జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 12 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 243 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పృష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ట్రాఫిక్ కష్టాలకు

# చెక్

## ఇక ఆ రహదారులన్నీ డబుల్ రోడ్లుగా అప్‌గ్రేడ్

- ఆర్‌అండ్‌బీలోని ప్రతి రాష్ట్ర రహదారిని రెండు వరుసలుగా విస్తరణ
- ప్రణాళికలు సిద్ధం చేసిన ప్రభుత్వం
- ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌కు ప్రతిపాదనలు
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొన్ని ఆర్‌అండ్‌బీ రహదారులను గుంతలరహితంగా మార్చడంపై ఫోకస్

**అమరావతి**

రాష్ట్ర రహదారుల్లో ఇంకా ఒక వరుసతోనే ఉన్నవాటిని విస్తరించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇకపై ఆర్‌అండ్‌బీలోని ప్రతి రాష్ట్ర రహదారి 2 వరుసలు (డబుల్ రోడ్లు)గా ఉండనుంది. దీనికయ్యే ఖర్చును 16వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెచ్చించాలని భావిస్తోంది. ఇందుకోసం ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌కు ప్రతిపాదనలు కూడా అందజేసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్‌అండ్‌బీ రహదారులు 12,653 కిలోమీటర్ల మేర ఉన్నాయి. వీటిలో ఇంకా - మిగతా3లో



## పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లోనూ

## 'భారత సేన గర్జించింది'

- భారత సైన్యం పరాక్రమాన్ని ప్రదర్శించింది
- పాక్ సైనిక ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోనూ గర్జించింది
- రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్
- పాక్ ప్రజలపై భారత్ దాడి చేయలేదు
- కానీ, దాయాది మాత్రం పౌరులే లక్ష్యంగా మన దేశంపై దాడులు చేసింది



# పాక్‌కు గట్టిగా బదులివ్వాలి

- పీవోకే విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు:
- పీవోకేను మాకు అప్పగించడం తప్ప పాక్‌కు వేరే మార్గం లేదు
- ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియ లేదు
- పాక్ కాల్పులు జరిపితే భారత్ దాడులు చేయడం ఖాయం
- 'వాళ్లు (పాక్) ఒక్క తూటా పేలిస్తే.. మీరు క్షిపణితో దాడి చేయండి

## కుటుంబానికి అన్ని విధాలా


# అండగా ఉంటాం



- అమర వీరుడి కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల ఆర్థిక సహాయం
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా మరో రూ. 25 లక్షలు
- వీర జవాను మరళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం

**గోరంట్ల**

అమర వీరుడు మురళీ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దేశ సరిహద్దులో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ భౌతికకయానికి ఆదివారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్, సత్యప్రసాద్, ఎస్.సవిత, సత్యకుమార్ యాదవ్‌తో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు గోరంట్ల మండలం, కళ్లితండాలో నివాళులు అర్పించారు. అనంతరం మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతి బాయి, శ్రీ శ్రీరాం నాయక్‌లను ఓదార్చారు. చిన్న వయసులో మురళీ నాయక్ గారు యుద్ధంలో ప్రాణోవ్వడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా - మిగతా3లో





## ఉగ్రవాదం అంతమే లక్ష్యంగా

## 'ఆపరేషన్ సిందూర్'

- తాము చేపట్టిన ఆపరేషన్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు
- దాడుల భయంతో ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయి
- పహల్గాంలో 26 మంది అమాయకులను ముష్కరులు పొట్టనపెట్టుకున్నారు
- పాకిస్థాన్ వణికిపోయింది: రాజీవ్ ఘాయ్
- గైడెడ్ మిస్సైల్స్‌తో ఉగ్రవాదుల శిబిరాల్ని ధ్వంసం చేశాం
- లాహోర్‌లో ఎయిర్ డిఫెన్స్ సిస్టంను నాశనం చేశాం

## వీర జవాన్ మురళీ నాయక్‌కు

# అంతిమ వీడ్కోలు



- ముగిసిన మురళీ నాయక్ అంత్యక్రియలు..
- స్పందించిన సీఎం చంద్రబాబు..
- రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం
- 5 ఎకరాల సాగుభూమితో పాటు... 300 గజాల ఇంటి స్థలం కేటాయిస్తాం
- అదే విధంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం

**అమరావతి**

దేశ సరిహద్దుల్లో వీర మరణం పొందిన వీర జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు సత్యసాయి జిల్లాలోని కళ్లితండాలో ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. వీర జవాన్ మురళీ నాయక్‌కు అంతిమ వీడ్కోలు పలుకుతున్నాను. ఒక్కగానొక్క కొడుకును పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రుల శోకంతో నా గుండె బరువెక్కింది. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన మురళీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. అమర వీరుడు మురళీనాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం ఇస్తాం. 5 ఎకరాల సాగుభూమితో పాటు... 300 గజాల ఇంటి - మిగతా3లో



## ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు

## భాగస్వామ్యం

- ఐరాస భద్రతామండలికి భారత బృందం
- మూడు గంటలల్లో పాకిస్థాన్ మాట తప్పి, బరితెగించి ఆర్‌ఎస్ పుర సెక్టార్‌లో భారత సైన్యం పై దాడి చేయడం తాజా ఉద్రిక్తతలకు కారణమైంది.
- పహల్గాంలో నరమేధానికి పాల్పడిన టెర్రరిస్టులు పాకిస్థాన్‌లోనే శిక్షణ పొందారని భారత్‌కు ఆధారాలు లభించాయి.

## ఏపీలో నామినేటెడ్

# పోస్టులు భర్తీ

- పలు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసిన కూటమి ప్రభుత్వం
- తాజాగా మరికొన్ని పదవులను భర్తీ
- అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత

**అమరావతి**

రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ కొనసాగుతోంది. ఇప్పటికే పలు స్థానాలను భర్తీ చేసిన కూటమి ప్రభుత్వం ఇవాళ తాజాగా మరికొన్ని పదవులను భర్తీ చేసింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్) ఛైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు (టీడీపీ) నియమితుల య్యారు. దీంతో పాటు పలు డీసీసీబీ ఛైర్మన్‌లను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ - మిగతా3లో



# ఉగ్రవాదం అంతమే లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్'




**ఇంటర్నెట్ డెస్క్:** ఉగ్రవాదాన్ని అంతం చేసే లక్ష్యంతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని భారత సైన్యం వెల్లడించింది. తాము చేపట్టిన ఆపరేషన్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపింది. దాడుల భయంతో ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది. పహల్గాంలో 26 మంది అమాయకులను ముష్కరులు పొట్టనపెట్టుకున్నారని భారత సైన్యం వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు మీడియా సమావేశంలో కీలక వివరాలు వెల్లడించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5, పాక్‌లోని 4 ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసినట్లు తెలిపింది.

**పాకిస్థాన్ వణికిపోయింది: రాజీవ్ ఘాయ్**

"పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులకు దీటుగా బదులివ్వాలని నిర్ణయించాం. ఉగ్రవాదులకు సరైన రీతిలో జవాబు చెప్పాలన్నదే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం. సరిహద్దు అవతల ఉన్న ఉగ్ర శిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించాం. స్పష్టమైన ఆధారాలతో 9 ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించాం. ఈ దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు చనిపోయారు. ఆ దాడులతో పాకిస్థాన్ వణికిపోయింది. ఆ తర్వాత మన పౌరులే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు పాల్పడింది. అనంతరం తగిన మూల్యం చెల్లించుకుంది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో 1999 ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఐసీ 814 హైజాక్ ఘటన, 2019లో పుల్వామా దాడుల్లో పాల్గొన్న ముష్కరులు హతమయ్యారు. వీరిలో యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదాసిర్ అహ్మద్ తదితరులు ఉన్నారు" అని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

**40 మంది పాక్ సైన్యం మృతి!**

"ఈ నెల 8, 9వ తేదీ రాత్రి భారత్‌పై గగనతల దాడికి పాకిస్థాన్ యత్నించింది. డ్రోన్లు, మానవరహిత విమానాలు మనవైపు దూసుకొచ్చాయి. వాటన్నింటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. పౌరులపై దాడులను అడ్డుకున్నాం. డ్రోన్ దాడులకు ప్రతిగా పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై బలమైన దాడులు నిర్వహించాం. గగనతలం నుంచి భూతలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించాం. లక్ష్యాల సాధనలో భారత్‌వైపు ఎలాంటి నష్టం లేకుండా దాడులు చేశాం. భారత్‌వైపు వచ్చిన ప్రతి డ్రోన్‌ను నిర్వీర్యం చేశాం" "లాహోర్, గుజ్రన్‌వాలా రాడార్ కేంద్రాలను ధ్వంసం చేశాం. డ్రోన్ల దాడుల సమయంలో పాకిస్థాన్ పౌరవిమానాలనూ ఆకాశంలోకి అనుమతించింది. పరిస్థితి గమనిస్తూ.. కచ్చితమైన లక్ష్యాలతో పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేశాం. మొత్తంగా మూడు రోజులపాటు కొనసాగిన దాడుల్లో 35 నుంచి 40 మంది పాకిస్థాన్ సైనికులు చనిపోయినట్లు అంచనా వేస్తున్నాం" అని డీజీఎంవో స్థాయి అధికారులు పేర్కొన్నారు.

**పర్యవసానాలు రుచిచూపించాం**

"భారత వాయుసేన, క్షిపణి రక్షణ వ్యవస్థలతో సైన్యం పాక్‌కు స్పష్టమైన సందేశం ఇచ్చాం. పాక్ దుస్సాహసానికి పాల్పడితే ఎలాంటి పర్యవసానాలు ఎదురవుతాయో చూపించాం. సైన్యం, వాయుసేన చర్యలకు అనుబంధంగా అరేబియా సముద్రంలో నౌకాదళం సర్వసన్నద్ధంగా ఉంది. కశ్మీర్ నుంచి గుజరాత్ వరకు సరిహద్దు నగరాలపై డ్రోన్ దాడులకు యత్నించింది. గుంపులు గుంపులుగా డ్రోన్‌లతో దాడులకు యత్నించింది" అని త్రివిధ దళాల అధికారులు పేర్కొన్నారు.

**మళ్లీ దాడులు చేస్తే..**

"పాక్ ఎన్ని దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ ప్రతిపాదన మేరకే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చాం. అయినా కొన్ని గంటల్లోనే మళ్లీ డ్రోన్ దాడులు కొనసాగించింది. ఇదే పరిస్థితి నేడు కొనసాగితే తీవ్ర ప్రతిచర్యలు ఉంటాయి. ఉల్లంఘనలపై దీటుగా స్పందించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు సైన్యాధ్యక్షుడు పూర్తి అధికారాలు ఇచ్చారు" అని డీజీఎంవో అధికారి స్పష్టం చేశారు.

# ఉగ్రవాదంపై రాజీ లేదు..
# పాక్‌ని తుడిచిపెట్టేసే సత్తా మనకు ఉంది


ఉందన్న శిందే.. మన దేశ దృఢమైన వైఖరిని చూసి పాకిస్థాన్

**ముంబయి:** ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టి పరిస్థితుల్లో సహించదని.. ప్రపంచ పటం నుంచి పాకిస్థాన్‌ను తుడిచిపెట్టేసే సత్తా మన దేశానికి ఉందని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే(%జుఎఖ్షీ్ర రాష్ట్రఅఅసవ%) అన్నారు. ఆదివారం ఆయన ముంబయిలో మీడియాతో మాట్లాడారు. నాలుగు రోజుల పాటు డ్రోన్, క్షిపణి దాడులతో సరిహద్దు ప్రాంతం దద్దరిల్లిన నేపథ్యంలో శనివారం భారత్ – పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన మరుసటి రోజు శిందే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉగ్రవాదంపై ఎట్టిపరిస్థితుల్లో రాజీ ఉండదని, దీన్ని సహించేది లేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు గట్టి సందేశాన్నిచ్చారన్నారు. బాహ్య ముప్పును ఎదుర్కొనేందుకు భారత్ సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. ఈ ప్రపంచ పటం నుంచి పాక్‌ను తుడిచిపెట్టే సామర్థ్యం భారత్‌కు ఉందన్న శిందే.. మన దేశ దృఢమైన వైఖరిని చూసి పాకిస్థాన్ నేర్చుకోవాలన్నారు. తన సొంత పరిమితులేంటో తెలుసుకొని భారత్‌తో సంబంధాలు పెట్టుకోవాలన్నారు. భారత్-పాక్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాల్పుల విరమణ, తదనంతర పరిస్థితిపై ఇరు దేశాల మధ్య సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్‌లైన్‌లో జరగనున్న ఈ చర్చల్లో రెండు దేశాల డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్‌లు పాల్గొననున్నారు.

# ప్రధాని మోదీకి జేడీ వాన్స్ ఫోన్




**న్యూఢిల్లీ:** అగ్రరాజ్యం అమెరికా సాక్షిగా భారత్-పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణ చర్చలకు ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీకి యూఎస్‌ఏ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఫోన్ చేసి మాట్లాడారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతలపై మోదీతో మాట్లాడారు జేడీ వాన్స్. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు జేడీ వాన్స్. అయితే పాక్ దాడి చేస్తే తాము దాడికి దిగుతామంటూ జేడీ వాన్స్‌కు మోదీ స్పష్టం చేశారు. తమ సంయమనం బలహీనత కాదని, దేశ భద్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని మోదీ పేర్కొన్నారు ఉగ్రవాదంపై రాజీపడే ప్రసక్తే లేదని జేడీ వాన్స్‌కు తేల్చిచెప్పారు నరేంద్ర మోదీ.

రేపు(సోమవారం) పాకిస్తాన్ తో కాల్పుల విరమణ అంశానికి సంబంధించి చర్చలు జరుగుతున్న సమయంలో జేడీ వాన్స్ ఫోన్ చేసి మాట్లాడటం చర్చనీయాంశమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ నేతృత్వంలో భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణ అంశంపై చర్చలు జరుగునున్న తరుణంలో జేడీ వాన్స్ ముందగా ఫోన్ చేసి మోదీతో మాట్లాడారు. అయితే అంతకమునుపే కశ్మీర్ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మోదీ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. పీవోకే విషయంలో భారత్ రాజీపడే ప్రసక్తే ఉండదన్నారు. దీనికి ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని అమెరికాకు పరోక్షంగా చెప్పేశారు మోదీ. పీవోకే తమదేనని, ఇందులో ఎవరు జోక్యం అవసరం లేదన్నారు. పీవోకేను తమకు అప్పగించడం ఒక్కటే పాకిస్తాన్ కు ఉన్న ఆప్షన్ అని మోదీ తెగేసి చెప్పేశారు. కాగా, భారత్, పాకిస్తాన్‌ల మధ్య చోటు చేసుకున్న ఉద్రిక్తతలు. ఆపై చోటు చేసుకున్న కాల్పుల విరమణ అంగీకారంతో పరిస్థితులు సద్దుమణిగాయి. పాకిస్తాన్ కాళ్ల బేరానికి డైరెక్ట్‌గా భారత్‌ను ఆశ్రయించకపోయినా అమెరికా అడ్డం పెట్టుకుని కాల్పుల విరమణకు వచ్చారన్నది జగమెరిగిన సత్యం. భారత్, పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకారం అంటూ ముందుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించడమే ఇందుకు ఉదాహరణ. ఇక్కడ యుద్ధానికి కాలుదువ్వింది పాకిస్తాన్.. అసలు కాల్పులకు పాల్పడుతోంది ఎవరు?. అది పాకిస్తాన్ కాదా?. అందుకు పహల్గామ్ ఘటన సాక్ష్యం కాదా?. మరి కాల్పుల విరమణ అనేది ఇక్కడ కేవలం పాకిస్థాన్‌కే వర్తిస్తుందనేది ప్రపంచానికి అంతటికీ అర్థమైంది. అయితే దాయాది పాకిస్తాన్‌ను అంత త్వరగా నమ్మలేమన్నది కూడా తేలిపోయింది. అయితే ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్‌ను భారత్ కొనసాగించనుంది. ఈ విషయాన్ని భారత ఆర్మీ స్పష్టం చేసింది కూడా. పాక్ ఏమైనా దుశ్చర్యలకు పాల్పడితే ఆపరేషన్ సిందూర్ సిద్ధంగానే ఉందనే సంకేతాలు పంపింది భారత ప్రభుత్వం.

# పీవోకే విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు

**ఢిల్లీ:** పీవోకేపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ విషయంలో తమ వైఖరిని ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చుకునేది లేదని తేల్చి చెప్పారు.. పీవోకేను మాకు అప్పగించడం తప్ప పాక్‌కు వేరే మార్గం లేదన్నారు మోదీ. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియ లేదని, పాక్ కాల్పులు జరిపితే భారత్ దాడులు చేయడం ఖాయమన్నారు.. 'వాళ్లు (పాక్) ఒక్క తూటా పేలిస్తే.. మీరు క్షిపణితో దాడి చేయండి' అంటూ త్రివిధ దళాలకు మోదీ ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. రేపు పాకిస్తాన్‌తో చర్చల వేళ భారత్ వైఖరి ఏమిటో ప్రధాని మోదీ ఒక్కరోజు ముందుగానే ప్రపంచానికి తేల్చి చెప్పారు. పీవోకే విషయంలో అవసరమైతే తాను మధ్యవర్తిత్వం వహిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అసలు పీవోకే విషయంలో తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని, దానిని పాక్ తమకు అప్పగించడం తప్పితే మరో మార్గం లేదని మోదీ వ్యాఖ్యానిండంతో ట్రంప్ దీనికి మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరం లేదనే విషయాన్ని మోదీ సూటిగా చెప్పేశారు. ఈ సమావేశంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్,సీడీఎస్‌తో పాటు త్రివిధ దళాదిపతులు హాజరయ్యారు.

## పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లోనూ 'భారత సేన గర్జించింది'



**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్యే కాదని, ఉగ్రవాదంపై పోరులో భారత రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్పానికి నిదర్శనమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులతోపాటు భారత వ్యతిరేక శక్తులపై మన సైన్యం ప్రతీకారం తీర్చుకుందన్నారు. భారత సైన్యం పరాక్రమాన్ని ప్రదర్శించిందని, పాక్ సైనిక ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోనూ గర్జించిందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఆయన ఉగ్ర శక్తులకు భారత్ దీటుగా బదులిస్తుందన్నారు. ఈ ఆపరేషన్ ఉగ్రవాదంపై పోరులో దృఢ సంకల్పంతోపాటు మన సైనిక శక్తి సామర్థ్యాలను చాటిచెప్పిందన్నారు. పహల్గాం బాధితులకు న్యాయం చేకూరిందన్నారు. పాక్ ప్రజలపై భారత్ దాడి చేయలేదని, కానీ, దాయాది మాత్రం పౌరులే లక్ష్యంగా మన దేశంపై దాడులు చేసిందన్నారు.

## పుల్వామా దాడి చేసింది మేమే': పాకిస్తాన్



**ఇస్లామాబాద్:** పాకిస్తాన్ మరోసారి తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. 2019 ఫిబ్రవరి 14న కశ్మీర్‌లోని పుల్వామాలో 40మంది భారత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రయాణిస్తున్న కాన్వాయ్‌పై దాడి వెనుక తమ హస్తం ఉందని అంగీకరించింది. ఇన్ని రోజులు పుల్వామా దాడిలో తమకు ప్రమేయం లేదన్న పాక్.. ఇప్పుడు బహిరంగంగా అంగీకరించడంపై అంతర్జాతీయ సమాజం నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిపై పాకిస్తాన్‌కు భారత్ తగిన గుణం పాఠం చెబుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో ఇండియన్ ఆర్మీ.. పాక్,పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో క్షిపణి దాడులు చేసింది. లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ ఉగ్ర స్థావరాల్ని, ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేసింది. దీంతో భారత్ చేతిలో చావు దెబ్బ తిన్న పాకిస్తాన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. భారత్ కొనసాగిస్తున్న ఆపరేషన్ సిందూర్‌పై బహిరంగంగా స్పందించింది. ఇటీవల ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీజీ ఐఎస్పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి,పాక్ ఎయిర్‌ఫోర్స్ ఎయిర్ వైస్ మార్షల్,పాకిస్తాన్ ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ పబ్లిక్ రిలేషన్స్ ఔరంగజేబ్ అహ్మద్ ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పుల్వామా దాడితో మా ఎత్తుగడ ఎలాంటిదో చూపించాం. మా దేశ గగనతలం, భూమి, జలాలు, ప్రజలకు ముప్పు పొంచి ఉంటే ఎట్టి పరిస్థితుల్లో రాజీపడబోం. దేశ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఇప్పటికే పుల్వామాలో మా వ్యూహాత్మక చతురత ప్రదర్శించాం' అని ఔరంగజేబ్ అహ్మద్ అన్నారు. ఔరంగజేబ్ అహ్మద్ ప్రకటనతో ఇన్ని రోజులు పుల్వామా దాడి వెనుక తమ పాత్రలేదని బుకాయించిన పాకిస్తాన్ ఇప్పుడు బహిరంగంగా ఉగ్రవాదంతో నెరుపుతున్న సంబంధాల గురించి ప్రకటన చేయడంపై విమర్శలకు దారి తీసింది.

## ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు భాగస్వామ్యం..
## ఐరాస భద్రతామండలికి భారత బృందం

కాల్పులు విరమణకు శనివారం రెండు దేశాలు అంగీకరించినా భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అంగీకారం కుదిరిన మూడు గంటలల్లో పాకిస్థాన్ మాట తప్పి, బరితెగించి ఆర్ఎస్ పుర సెక్టార్‌లో భారత సైన్యం పై దాడి చేయడం తాజా ఉద్రిక్తతలకు కారణమైంది. ఈ క్రమంలో రెండు దేశాల డీజీఎంవోలు సోమవారం మధ్యాహ్నం హాట్‌లైన్‌లో చర్చలు జరుపబోతున్నారు. ఆ చర్చలపై ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే పహల్గాంలో నరమేథానికి పాల్పడిన టెర్రరిస్టులు పాకిస్థాన్‌లోనే శిక్షణ పొందారని భారత్‌కు ఆధారాలు లభించాయి. ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు భాగస్వామ్యం ఉందని నిర్ధారించే ఈ తాజా ఆధారాలను ఐక్యరాజ్య సమితి భద్రతామండలికి అందజేయాలని భారత్ భావిస్తోంది. వచ్చే వారం జరుగనున్న 'యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్ రిసొల్యూషన్ 1267 (%ఖచీూజ=% 1267)' సాంక్షన్స్ కమిటీ సమావేశంలో తాజా సాక్ష్యాధారాలను అందజేయనుంది. అందుకోసం భారత్ ఒక బృందాన్ని భద్రతామండలికి పంపుతోంది. ఈ విసయాన్ని ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

## ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు భాగస్వామ్యం.



కాల్పులు విరమణకు శనివారం రెండు దేశాలు అంగీకరించినా భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అంగీకారం కుదిరిన మూడు గంటలల్లో పాకిస్థాన్ మాట తప్పి, బరితెగించి ఆర్ఎస్ పుర సెక్టార్‌లో భారత సైన్యం పై దాడి చేయడం తాజా ఉద్రిక్తతలకు కారణమైంది. ఈ క్రమంలో రెండు దేశాల డీజీఎంవోలు సోమవారం మధ్యాహ్నం హాట్‌లైన్‌లో చర్చలు జరుపబోతున్నారు. ఆ చర్చలపై ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే పహల్గాంలో నరమేథానికి పాల్పడిన టెర్రరిస్టులు పాకిస్థాన్‌లోనే శిక్షణ పొందారని భారత్‌కు ఆధారాలు లభించాయి. ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు భాగస్వామ్యం ఉందని నిర్ధారించే ఈ తాజా ఆధారాలను ఐక్యరాజ్య సమితి భద్రతామండలికి అందజేయాలని భారత్ భావిస్తోంది. వచ్చే వారం జరుగనున్న 'యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్ రిసొల్యూషన్ 1267 (%ఖచీూజ=% 1267)' సాంక్షన్స్ కమిటీ సమావేశంలో తాజా సాక్ష్యాధారాలను అందజేయనుంది. అందుకోసం భారత్ ఒక బృందాన్ని భద్రతామండలికి పంపుతోంది. ఈ విసయాన్ని ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

# వీర జవాన్ మురళీ నాయక్‌కు అంతిమ వీడ్కోలు

-మొదటిపేజీ తరువాయి

స్థలం కేటాయిస్తాం. అదే విధంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం. మురళీ నాయక్ నేడు మన మధ్య లేకపోయినా.... ఆయన దేశం కోసం చేసిన త్యాగం ఎప్పుడూ స్ఫూర్తి రగిలిస్తునే ఉంటుందని తెలుపుతూ నివాళి ఘటిస్తున్నానని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

ఇక ఏపీ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా కళ్లితండాకు చెందిన వీరజవాన్ మురళీ నాయక్ గారి భౌతికకాయానికి అశ్రు నివాళులు అర్పించాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం ఇచ్చే ప్రయత్నం చేశాను. అగ్నివీర్ మురళీ నాయక్ ఋణం తీరనిది.జైహింద్ అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ - పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకున్నాయి. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకారంగా దాయాది దేశం పాకిస్థాన్ సైన్యం రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది. ఆ క్రమంలో క్షిపణులు, డ్రోనులను భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలే లక్ష్యంగా ప్రయోగించింది. వీటిని భారత్ సైనిక బలగాలు ఎక్కడికక్కడ కూల్చేశాయి. అయితే జమ్మూ కాశ్మీర్ సరిహద్దులో పాకిస్థాన్ సైన్యం జరిపిన



కాల్పుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్ మురళీ నాయక్ మరణించారు. ఆతడి మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. మురళీ నాయక్ మృతి పట్ల వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ నాయక్ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక మురళీ నాయక్ కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియాతోపాటు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అలాగే 300 గజాల భూమి సైతం ఆ కుటుంబానికి ఇస్తామని ప్రభుత్వం వెల్లడించింది. మురళీ నాయక్ అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి. అతడి పార్థీవ దేహాన్ని మంత్రి లోకేశ్ మోశారు.

# కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం

-మొదటిపేజీ తరువాయి

పవన్ కళ్యాణ్ గారు మీడియాతో మాట్లాడుతూ "గత నెల 22వ తేదీన పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి నేపథ్యంలోనే మన దేశం పాకిస్థాన్ కి అండగా ఉన్న టెర్రరిస్ట్ క్యాంపుల మీద దాడి చేసి ఉగ్ర శిబిరాలు ధ్వంసం చేసింది. అందుకు ప్రతిగా సరిహద్దుల్లో పాకిస్థాన్ కూడా కాల్పులు ప్రారంభించడంతో మన దేశంలోని ఐదు సరిహద్దు రాష్ట్రాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఉద్రిక్తతల్లో అగ్నివీర్ గా 2022లో విధుల్లో చేరిన ఆంధ్రప్రదేశ్ కి చెందిన మురళీ నాయక్ అమరులయ్యారు. రైల్వే ఉద్యోగం వచ్చినా కాదనుకుని దేశం కోసం పని చేయాలనుకున్న యువకుడు మురళీ నాయక్. అవసరం అయితే దేశం కోసం ప్రాణాలు ఇస్తానని చెప్పి సైన్యంలో చేరిన 23 ఏళ్ల వయస్సుకే ప్రాణాలు కోల్పోవాల్సి రావడం బాధాకరం. సరిహద్దుల్లో ఉగ్రదాడులు, యుద్ధాలు జరిగితే దాని ప్రభావం దేశం మొత్తం కనబడుతుంది అనడానికి ఇది మరో ఉదాహరణ. చిన్న వయసులోనే ఈ అగ్నవీరుడు మతి చెందడం తీవ్రంగా కలచివేసింది. ఉగ్రదాడికి వారం రోజుల ముందు పాకిస్థాన్ ఆర్మీ జనరల్ ఉగ్రవాదులను ప్రేరేపించి దాడికి ఉసిగొల్పారు. అనేక మంది అమాయకుల ప్రాణాలు అన్యాయంగా బలిగొన్నారు. 1947లో దేశం నుంచి విడిపోయారు. నాలుగుసార్లు యుద్ధాలు చేశారు. ఇప్పటికీ అమాయకులను పొట్టన పెట్టుకుంటున్నారు. అయినా పాకిస్థాన్ దాహం తీరలేదు. నిన్నటికి నిన్న కాల్పుల విరమణ అని ఒప్పుకొని దాన్ని



ఉల్లంఘించిన ప్రభుత్వం అది. పాకిస్థాన్ కి ఒక విధానం అంటూ లేదు. వాళ్లు చేసే అరాచకాలు, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు భారత దేశానికి ఇబ్బందిగా మారాయి. ఢిల్లీ, ముంబై దాడులు కావచ్చు. కశ్మీర్ లో కావచ్చు, కోయంబత్తూర్, జమా మసీద్ పేలుళ్లు, గోకుల్ చాట్, లుంబినీ పార్క్ పేలుళ్లు కావచ్చు. వీటన్నింటికీ ఎక్కడో ఒక చోట ముగింపు పలకాలి. మోదీ ప్రభుత్వం సరైన గుణపాఠం చెప్పాలని కోరుకుంటున్నారు.

**ఆర్థిక సహాయంతో పాటు 5 ఎకరాల పొలం..**

మురళీ నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 50 లక్షలు, తన వ్యక్తిగత సాయం కింద రూ. 25 లక్షలు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరఫున మురళీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చాం. ఆ కుటుంబానికి ఐదు ఎకరాల స్థలం, 300 గజాల ఇంటి స్థలంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం. మురళీ నాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేస్తాం. ఆ కుటుంబానికి ఇంకా ఎలాంటి సాయం కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. మురళీ నాయక్ నా అభిమాని కూడా అని తెలిసి చాలా బాధ కలిగింది. ఈ పరిస్థితుల్లో ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించేందుకు రావడం బాధాకరం. మురళీ నాయక్ అందరికంటే దేశాన్ని ప్రేమించే వ్యక్తి. అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధ కలిగించింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వారికి అండగా ఉంటుంది" అన్నారు. కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత గారు, సత్యకుమార్ యాదవ్, సవిత, పార్లమెంటు సభ్యులు పార్థసారధి, శాసన సభ్యులు శ్రీ దగ్గుబాటి ప్రసాద్, పల్లె సింధూరరెడ్డి, ఎం.ఎస్. రాజు, అహుడా ఛైర్మన్ టి.సి. వరుణ్, జనసేనట పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, పార్టీ నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, భవానీ రవికుమార్, పత్తి చంద్రశేఖర్, ఈశ్వర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో నామినేటెడ్ పోస్టులు భర్తీ

-మొదటిపేజీ తరువాయి

చేసింది. ఏలూరు జిల్లా డీసీసీబీ (డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్) ఛైర్మన్‌గానూ ఆయన బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఈ క్రమంలోనే మరికొన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా ఆలపాటి సురేశ్ (అమరావతి జేఏసీ)ని నియమించింది. ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా రాయపాటి శైలజ (అమరావతి జేఏసీ)ని ఎంపిక చేసింది.

**తాజాగా భర్తీ చేసిన నామినేటెడ్ ఛైర్మన్‌ల పోస్టులు ఇవే :**

ఆంధ్రప్రదేశ్ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ బోర్డు - డా. జెడ్. శివప్రసాద్ (నెల్లూరు సిటీ) (టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ - ఎస్. రాజశేఖర్ (కుప్పం) (టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ - సుగుణమ్మ (తిరుపతి) (టీడీపీ)


ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ - వాణి వెంకట శివ ప్రసాద్ పెన్నుబోయిన (ఏలూరు) - టీడీపీ

ఆంధ్రప్రదేశ్ ఎన్‌ఆర్టీ సొసైటీ - రవి వేమూరు (తెనాలి) - టీడీపీ

ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - మలేపాటి సుబ్బానాయుడు (కావలి) - టీడీపీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ - కె.ఎస్.జవహర్ (కొవ్వూరు) - టీడీపీ

ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు - వెంకట శివుడు యాదవ్ (గుంతకల్)- టీడీపీ




ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల బోర్డు- వలవల బాబ్జీ (తాడేపల్లిగూడెం) - (టీడీపీ)

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ - బురుగుపల్లి శేషారావు (నిడదవోలు) టీడీపీ

ఆంధ్రప్రదేశ్ మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ - పీతల సుజాత (భీమవరం) - టీడీపీ

తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ - దివాకర్ రెడ్డి (తిరుపతి) - టీడీపీ

ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య - పెదిరాజు కొల్లు (నరసాపురం) - టీడీపీ

ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ - పేరేపి ఈశ్వర్ (విజయవాడ తూర్పు) - టీడీపీ

ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ - మల్లెల ఈశ్వరరావు ( గుంటూరు పశ్చిమ) - టీడీపీ

ఆంధ్రప్రదేశ్ టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య - ఆకాసపు స్వామి ( తాడేపల్లిగూడెం) - టీడీపీ

ఆంధ్రప్రదేశ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ - రియాజ్ (ఒంగోలు) -జనసేన

ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ - పసుపులేటి హరి ప్రసాద్ (తిరుపతి) - జనసేన

ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సహకార సంస్థ - లీలకృష్ణ (మండపేట)- జనసేన

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ - సోల్ల బోజ్జి రెడ్డి (రంపచోడవరం) - బీజేపీ

%చీశీఎఱఅఞవ్ఎు ్రాశీర్ం అఅ ాూా% : మరోవైపు ప్రకాశం జిల్లా డీసీసీబీ ఛైర్మన్‌గా కామేపల్లి సీతారామయ్య (టీడీపీ), కాకినాడ జిల్లా డీసీసీబీ ఛైర్మన్‌గా తుమ్మల రామస్వామి(బాబు)(జనసేన) నియమితులయ్యారు. మరోవైపు ఏలూరు జిల్లా డీసీఎంఎస్ (డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ) ఛైర్మన్‌గా చాగంటి మురళీ కృష్ణ (చిన్నా) (జనసేన), ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్‌గా కసిరెడ్డి శ్యామల (టీడీపీ), కాకినాడ జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్‌గా పి. చంద్రమౌళి (టీడీపీ) కూటమి ప్రభుత్వం నియమించింది.

సంబరాలు చేసుకున్న అభిమానులు : ఆప్కాబ్ ఛైర్మన్?గా గన్ని వీరాంజనేయులును నియమించడంతో ఆయన కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంతోషం వ్యక్తం చేశారు. గన్నిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సామాన్యుడైన తనకు ఇంత గొప్ప పదవిని ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు గన్ని కృతజ్ఞతలు తెలిపారు. అప్కాబ్ ఛైర్మన్, జిల్లా డీసీసీబీ ఛైర్మన్?గా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు.

## చర్చానీయంగా జగన్ కామెంట్స్

**గుంటూరు :** ఎక్కడ ఉన్నా.. ఎవ్వర్నీ వదలబోం.. పార్టీ నాయకుల సమావేశంలో జగన్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా వైసీపీ సానుభూతిపరులను ఇబ్బంది పెడుతున్న పోలీసుల పేర్లు రాసిపెట్టండి అని జగన్ చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యాఖ్యలపై పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది'మన కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి.. ఎవ్వరినీ వదలం.. సప్త సముద్రాల అవతల ఉన్నా విడిచిపెట్టం.. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం' అని వైసీపీ చీఫ్ జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కామెంట్స్‌పై ఇప్పుడు ఏపీ పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.'కేవలం వైసీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు.. కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తా. ఈరోజు చంద్రబాబు, పోలీసులు చేస్తున్నది దుర్మార్గం. వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో.. రేపు అదే పెరుగుతుంది. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం.. అది మామూలుగా ఉండదు' అని జగన్ వార్నింగ్ ఇచ్చారు.'ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను చూశాక నేను ఒకటే చెబుతున్నాను.. ఇప్పుడు బాధపడుతున్న కార్యకర్తలకు పూర్తి న్యాయం చేస్తాను. ఈరోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే.. ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. కాబట్టి, ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడు' అని జగన్ వ్యాఖ్యానించారు'ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటారు. ఇంకోరోజు సినీ నటి కేసు అంటారు. చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే.. ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోము' అని జగన్ స్పష్టం చేశారు.జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు.. అటు రాజకీయ నాయకుల్లో.. ఇటు పోలీసు వర్గాల్లో చర్చకు దారితీశాయి. గతంలో కూడా జగన్ కొందరు పోలీసు అధికారుల పేర్లు చెప్పిమరీ వార్నింగ్ ఇచ్చారు. కానీ.. నేరుగా పేర్లు రాసిపెట్టండి.. తర్వాత వాళ్ల సంగతి చెబుదాం అని ఎప్పుడూ అనలేదు. దీంతో పోలీసుల్లో జగన్ కామెంట్స్‌పై చర్చ జరుగుతోంది.

## ట్రాఫిక్ కష్టాలకు చెక్

-మొదటిపేజీ తరువాయి

4450 కిలోమీటర్ల రోడ్లు ఏక వరుస (3.75 మీటర్ల వెడల్పు) లేదా మధ్యస్థంగా (5.5 మీటర్ల వెడల్పుతో) ఉన్నాయి. వీటిని కూడా రెండు వరుసలుగా (7 మీటర్ల వెడల్పు) చేయనున్నారు. ఇందుకుగాను మొత్తం రూ.17,800 కోట్లు ఖర్చవుతుందని ఆర్అండ్‌బీ ఇంజినీర్లు అంచనా వేశారు. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొన్ని ఆర్అండ్‌బీ రహదారులను గుంతలరహితంగా మార్చడంపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా 20,058 కిలోమీటర్ల మేర గుంతలు పూడ్చేందుకు సీఎం చంద్రబాబు రూ.861.11 కోట్ల నిధులను మంజూరు చేశారు. నవంబర్ మొదటి వారంలో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. వైఎస్సార్సీపీ హయాంలో రోడ్లను పట్టించుకోకుండా, గుంతలు పూడ్చేందుకు కూడా నిధులు కేటాయించలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రహదారులు అత్యంత ఘోరంగా మారాయి. రోడ్లపై అడుగుకో గుంతతో వాహనదారులకు ప్రత్యక్ష నరకం ఎలా ఉంటుందో చూపాయి. ప్రజల ఒళ్లు గుల్లవుతున్నా, వాహనాలు డొల్లగా మారుతున్నాసరే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్?రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చూపారు. రోడ్డుపైకి వెళ్లాలంటేనే వాహనదారులు భయపడే పరిస్థితి తీసుకొచ్చారు. దీంతో గుంతల రహదారుల నుంచి ఉపశమనం కల్పిస్తామని ఇచ్చిన ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. అధ్వానంగా ఉన్న పలు రహదారుల్లో జనవరి చివరినాటికి పనులు పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యాన్ని నిర్దేశించారు. డిసెంబర్ చివరి వరకు వర్షాలు కురవడంతో కొన్ని జిల్లాల్లో పనులు ఆలస్యమయ్యాయి. ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తరచూ సమీక్షలు నిర్వహిస్తూ రోజువారీ నివేదికలు తెప్పించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూశారు. ఇవే కాకుండా గతంలో మధ్యలో ఆగిపోయిన పలు రోడ్లకు నిధులిచ్చి వాటిని పూర్తిచేయిస్తున్నారు.

## ఆచితూచి దెబ్బ..



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుందిఅయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు.ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రాజ్ కసిరెడ్డి తో పాటు వైసీపీ పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితో పాటు మరికొందరిని ఈడీ నిందితులుగా చేర్చడంతో ఇది జగన్ ను కూడా ఇరికించడానికి ముందస్తు ట్రయల్ అని ఈ కేసు తెలిసిన వారు అంటున్నారు. అయితే జగన్ మానసికంగా సిద్ధమయినప్పటికీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ తో పాటు సీబీఐ కూడా ఈ కేసులో ఎంటర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. అదే జరిగితే జగన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థలు విచారించే అవకాశాలు కూడా లేకపోలేదని పలువురు న్యాయనిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడలో సక్సెస్ అయినట్లేనని రాజకీయంగా కూడా కామెంట్స్ వినపడుతున్నాయి.

## నా జీతమంతా అనాథ పిల్లలకే

**కాకినాడ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా ఉండేందుకు ముందుకు వచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే నెల జీతాన్ని ఒక్కొక్కరికీ రూ. 5 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు.పరిపాలనలో తనదైన ముద్ర వేసేలా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముందుకెళ్తున్నారు. ఓవైపు తనకు కేటాయించిన శాఖలపై నిత్యం సమీక్షలు చేస్తూ? అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. మరోవైపు పలువురికి సాయం చేస్తూ తనలోని ఉదారతను చాటుకుంటున్నారు. తాజాగా పవన్ కల్యాణ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని అనాథ పిల్లలకు అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు.తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా తన నెల వేతనాన్ని ఇచ్చేందుకు పవన్ కల్యాణ్ ముందుకొచ్చారు. ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం అందించనున్నారు. మిగిలిన వేతనం కూడా వారి బాగోగులకే ఖర్చు చేయనున్నారు. ప్రతి నెలా వారి ఇంటి వద్దనే అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పదవి ఉన్నంతకాలం సాయం కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజల సంక్షేమంతోపాటు సమస్యల పరిష్కారం తన బాధ్యత అని ఉద్ఘాటించారు. శుక్రవారం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు తన వేతనం నుంచి ఒక్కొక్కరికీ నెలకి రూ. 5 వేల చొప్పున రూ. 2,10,000 ఆర్థిక సాయం అందించారు. "పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడిగా గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత' అని చెప్పారు."పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన జీతాన్ని అక్కడే వినియోగించాలని నిర్ణయించుకున్నాను. అందులో భాగంగా నియోజకవర్గం పరిధిలోని తల్లిదండ్రులు లేని బిడ్డల భవిష్యత్తు కోసం ఆ మొత్తం ఖర్చు చేయనున్నాం. పదవి ఉన్నంతకాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాం" అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు.ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శాసన సభ్యుడిగా ఎన్నికైన తర్వాత వేతనం తీసుకోకూడదని నిర్ణయించుకున్నాను. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను.నన్ను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గం పరిధిలో కన్నవారు దూరమైన పిల్లల భవిష్యత్తు కోసం, వారి చదువుల ఖర్చు చేయాలనుకున్నాను. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాల జీతం మొత్తం అనాథ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాను" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఈ చెక్కులను అందజేశారు. అందుబాటులో ఉన్న 32 మందికి స్వయంగా పవన్ కల్యాణ్ చేతుల మీదుగా నగదును అందజేయగా? మిగిలిన పది మందికీ జిల్లా యంత్రాంగం ద్వారా అందజేయనున్నారు. ఇకపై ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేయనున్నారు.

## సంపాదకీయం

# సముచిత నిర్ణయాలు

స్వీయ లోటుపాట్లను సరిదిద్దుకోవటంలో న్యాయవ్యవస్థ సక్రమంగా వ్యవహరించటం లేదన్న విమర్శలు వస్తున్న నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం తీసుకున్న రెండు నిర్ణయాలు ఎన్నదగి నవి. ఇప్పటికే 21 మంది న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించగా, వాటిని సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. మొన్న మార్చి 4న ఢిల్లీలోని తన అధికార నివాసంలో భారీ యెత్తున కరెన్సీ కట్టలు బయటపడిన ఉదంతంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూ, ప్రధాని నరేంద్ర మోదీకీ లేఖ రాయటం కీలక పరిణామం. ఆ ఉదంతంపై విచారణకు నియమించిన ముగ్గురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదికనూ, జస్టిస్ వర్మ ఇచ్చిన ప్రత్యుత్తరాన్ని కూడా దానికి జతపరిచారు. అవినీతి మకిలి అంటిన న్యాయమూర్తుల్ని తొలగించటమనే ప్రక్రియ చాలా సుదీర్ఘమైనదీ, సంక్లిష్టమైనదీ. న్యాయమూర్తిపై ఆరోపణలొచ్చినప్పుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి అంత ర్గత విచారణ కమిటీని నియమించటం, అది ఇచ్చే నివేదికపై నిందపడిన న్యాయమూర్తి అభిప్రా యాన్ని కోరటం, ఆ తర్వాత అవసరమనుకుంటే రాజీనామా లేదా స్వచ్ఛంద పదవీ విరమణ చేయమని అడగటం రివాజుగా వస్తోంది. అందుకు నిరాకరిస్తే పార్లమెంటులో అభిశంసన తీర్మానం ద్వారా తొలగించమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిఫార్సు చేస్తారు. ఈ తీర్మానం కోసం ఇచ్చే నోటీసుపై లోక్‌సభలో కనీసం 150 మంది ఎంపీలూ, రాజ్యసభలో కనీసం 50 మందిఎంపీలూ సంతకాలు పెట్టాల్సివుంటుంది. ఆ తీర్మానాన్ని అనుమతించాలో లేదో స్పీకర్ లేదా రాజ్య సభ చైర్మన్ నిర్ణయిస్తారు. రాజ్యాంగంలోని 124, 218 అధికరణలు దుర్వర్తన లేదా అసమర్థత ఆరోపణల ఆధారంగా న్యాయమూర్తుల తొలగింపునకు అవకాశాన్నిస్తున్నాయి. అయితే ఇన్ని దశా బ్దాల్లో ఈ ప్రక్రియ కింద పదవిని కోల్పోయిన న్యాయమూర్తి ఒక్కరూ లేరంటే ఆశ్చర్యం కలుగుతుంది. అలాగని ఫిర్యాదుల సంఖ్య తక్కువేం లేదు. 2017%-%2021 మధ్య సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికీ, వివిధ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకూ 1,631 ఫిర్యాదులు వచ్చాయని చెబుతున్నారు. అయితే అంతర్గత విచారణ ప్రక్రియ రహస్యమైనది కావటంవల్ల ఎంతమంది న్యాయమూర్తులపై విచారణ జరిగిందో, ఎందరిపై చర్యలు మొదలయ్యాయో తెలియదు. తొలిసారి 1993లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామస్వామిపై నిధుల దుర్వినియోగం విషయంలో వచ్చిన ఆరోపణల పర్యవసానంగా పార్లమెంటులో అభిశంసన ప్రక్రియ నడిచింది. అప్పట్లో ఆయనపై వచ్చిన 14 ఆరోపణల్లో పదకొండింటికి ఆధారాలున్నాయని తేల్చారు. తీరా పార్లమెంటులో అభిశంసన తీర్మానంపై జరిగిన వోటింగ్‌కు కాంగ్రెస్ గైర్హాజర్ కావటంతో అది వీగిపోయింది. 2009లో అప్పటి సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీడీ దినకరన్‌పైనా ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న అభియోగం వచ్చింది. అభిశంసన ప్రక్రియ ప్రారంభం కాగానే ఆయన రాజీనామా చేయటంతో అది అర్థాంతరంగా ముగిసింది. మద్రాస్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె. వీరాస్వామిపై అవినీతి కేసులో సీబీఐ చార్జిషీటు నమోదు చేసింది. కానీ విచారణ ముందుకు సాగకుండా ఆయన అన్నివిధాలా ప్రయత్నించారు. చివరకు 2010లో ఆయన మరణించారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ విశ్వహిందూ పరిషత్ సభలో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. సుప్రీంకోర్టు కొలీజియం బహిరంగ క్షమాపణ చెప్పాలని, వివరణనివ్వాలని కోరింది కూడా. కానీ ఇంతవరకూ అదేం జరగలేదు. అదే హైకోర్టుకు చెందిన జస్టిస్ ఎస్ఎన్ శుక్లా అవినీతిపై అంతర్గత కమిటీకి ఆధారాలు లభ్యమయ్యా యన్నారు. కేసుల విచారణ పని అప్పగించటం మానే శారు. కానీ ఆయన రిటైరయ్యేవరకూ న్యాయ మూర్తిగా జీతభత్యాలు తీసుకుంటూనే వున్నారు. అందుకే అవినీతి ఆరోపణలున్న ప్రభుత్వోద్యో గులూ, రాజకీయ పక్షాల నేతల మాదిరి న్యాయమూ ర్తులపై విచారణ సాగటం లేదన్న విమర్శలుంటున్నాయి. జస్టిస్ వర్మ వ్యవహారశైలి మొదటినుంచీ అనుమానాలకు తావిచ్చేదిగావుంది. మార్చి 14%-%15 రాత్రి అగ్నిప్రమాదం జరిగినప్పుడు కొన్ని కరెన్సీ కట్టలు తగలబడినా, మిగిలినవి సురక్షతంగా వున్నాయని మొదటగా అక్కడికొచ్చిన అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు చెప్పగా... అటుపై బాగున్న కట్టలు మాయమయ్యాయి. దీనిపై జస్టిస్ వర్మ వివరణ సంతృప్తికరంగా లేకపోవటంతో వ్యవహారం అభిశంసన వరకూ వెళ్లింది. ఇప్పటికే కేసుల విచారణనుంచి ఆయన్ను తప్పించారు. నిజానికి జస్టిస్ వర్మ ఉదంతం ప్రభావంతోనే న్యాయవ్యవస్థపై నింద పడకూడదన్న ఉద్దేశంతో జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటన నిర్ణయం తీసుకున్నారు. మన దేశంలో న్యాయమూర్తులు ఆస్తులు ప్రకటిస్తున్నా ఎవరైనా సమాచార హక్కు చట్టంకింద కోరితే తప్ప వివరాలు బహిరంగపరిచే విధానం లేదు. బ్రిటన్, కెనడాల్లోనూ అంతే. అయితే అమెరికా, దక్షిణ కొరియా, అర్జెంటీనా, రష్యాల్లో చట్టప్రకారం న్యాయమూర్తుల ఆస్తుల వెల్లడి తప్పనిసరి. ఏదేమైనా జస్టిస్ సంజీవ్ ఖన్నా తాజా నిర్ణయం పారదర్శకత దిశగా ఒక కీలకమైన ముందడుగనే చెప్పాలి. అయితే నిందపడిన న్యాయమూర్తులను లోక్‌పాల్ చట్టం కింద విచారించవచ్చునా లేదా అన్నది ఇంకా తేలాల్సేవుంది. మొత్తానికి స్వీయప్రక్షాళనకు న్యాయవ్యవస్థ నడుం బిగించటంప్రశంసనీయమైన పరిణామం.

# మనం మనలా ఉండటమే విజయం



2025, మే 10వ తేదీన'పాకిస్థాన్! యుద్ధం చేయలేదుబీ చేయకుండా ఉండలేదుబీ చేస్తే ఉండేలా లేదు!' ధాము నర్మాల అనే జర్నలిస్ట్ మిత్రుడు రాసిన పై లైన్ ప్రస్తుత యధార్థ స్థితిని చెప్తున్నది. అయితే, పాక్-భారత్‌ల బలాబలాలుబీ అంతర్జాతీయ అంశాలుబీ దౌత్య పరిభాషబీ మతానికీ, ఉగ్రవాదానికీ సారూప్య వైరుధ్యాలు ఇవేవీ పట్టకుండా ఊగిపోతున్న రెండు శిబిరాలు మన దేశమంతా గోచరిస్తున్నయి. సామాజిక మాధ్యమాల్లో వీటి ప్రతినిధిత్వం స్పష్టంగా కనిపిస్తున్నది. 'భారతదేశం ఇంటాబయటా విధ్వంసానికి పాల్పడుతున్నది. యుద్ధం ఎవరికీ మంచిది కాదు%ౌ%' లాంటి సువచనాలు అలవోకగా దొరలిస్తున్నది ఒక శిబిరం. 'ఇదే అదను, పాక్‌ను నేలమట్టం చేయాలి' అంటూ ఊగిపోతున్నది మరొక శిబిరం.

బీ.ఆర్. చోప్రా 'మహాభారత్' సీరియల్ కాలం లాగా మనం నిర్మోహంగా చూడగలిగితే చాలా విషయాలు స్పష్టమవుతయి. పాకిస్థాన్ కంటే మెరుగైన సమాజపు పౌరులుగా భారతీయులకు ఈ దృష్టి అవసరం. ఈ వ్యాసం ఆ ప్రయత్నంలో భాగమే.

పహల్గాం ఊచకోత ఉగ్రవాదానికి, మతానికి హద్దు చెరిపివేసింది. మతం అడిగి, ఖురాన్ కల్మా చదవగలరో, లేదో అడిగి మరీ చంపడం ముమ్మాటికీ దారుణ హత్యలే. పాకిస్థాన్ మసీదుల్లో సైతం బాంబులు పేల్చి, సాటి ముస్లింలను బలిగొన్న సంఘటనల సందర్భంలో 'ఉగ్రవాదానికి మతం లేదు' అనగలిగే మా బోంట్లను పహల్గాం అశక్తులను చేసింది. గతంలో కూడా హిందూ-ముస్లిం మత ఘర్షణలు, కర్ఫ్యూలను మనం చూసినం. కట్టూబొట్టు చూసి పరస్పరం చంపుకొన్న విషాదం మనకు ఎరుకే. అయితే ఈ ధోరణి క్రాస్-బోర్డర్ టెర్రరిజానికి వ్యాపించడం కొత్త పరిణామం.

భారత ప్రభుత్వం, సైన్యం ఈ అంశాన్ని చాలా లోతుగా చూడటం వల్లనే సంయమనంతో కూడిన ప్రతిచర్యకు దిగింది. పాక్ పౌరులే కాదు, పాక్ మిలటరీ స్థావరాలు సైతం తమ లక్ష్యం కాదంటూ ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి జరిపింది. నెహ్రూ కాలం నాటి దౌత్య పరిణతి ఇప్పుడూ కొనసాగుతుండటం ముదావహం. అటు ఐక్యరాజ్య సమితిలో పాక్ ఒంటరి అయ్యింది, తన మిత్ర దేశం చైనా కూడా మౌనం వహించవలసి రావడం ఎవరు దోషో తేటతెల్లం చేసింది. కాబట్టే సౌదీ, దుబాయ్, అఫ్ఘాన్ లాంటి ముస్లిం దేశాలు పాక్‌ను తప్పుబట్టినయి. ఉగ్రదాడులను ప్రోత్సహించడం పాక్ మానుకోవడం ఒక్కటే సమస్యకు పరిష్కారం.

పేదరికం, నిరక్షరాస్యతలో తమ పౌరులను నిరంతరం ఉంచుతూ, వారి దుస్థితికి కారణం దాయాది భారత్ అని రెచ్చగొడుతూ పబ్బం గడుపుకొంటరు పాక్ పాలకులు, ముఖ్యంగా సైనికాధికారులు, నియంతలు! వారు మాత్రం లండన్‌లో విలాస జీవితం గడుపుతూ ఉంటరు. తమ పిల్లలకు పంజాబీ, ఉర్దూ భాషలు రానంత 'బ్రిటిషర్లు'గా వారిని పెంచుతరు.

సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. దశాబ్దంన్నర క్రితం ట్యునీషియాలో నియంతను 28 రోజుల్లో దించేసింది సామాజిక మాధ్యమ ప్రేరేపిత 'జాస్మిన్ విప్లవం'. బంగ్లాదేశ్, శ్రీలంకలో సైతం ప్రజాగ్రహానికి రాజసౌధాలు బూడిదైనయి. పాక్‌లో ఇలాంటి ప్రజా తిరుగుబాటు రావాల్సిందే. కొందరు భారత రాజకీయవాదులు కోరుకుంటున్నట్టు అది మన వల్ల సాధ్యం కాదు. కోడిగుడ్డు లోపలి నుంచి ఒత్తిడి వస్తే ప్రాణం పోసుకుంటుంది, బయటి ఒత్తిడికి చితికిపోతుంది. సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. 'గజ్వా-ఏ-హింద్' (భారతదేశ ఇస్లామీకరణ) అజెండాను తమ మదర్సాలలో పెంచి పోషిస్తున్నది పాక్. ఆ విషవాయువులను ఒక్క సామాన్య ప్రజలే కాదు అక్కడి మేధావులు, చదువుకున్నవాళ్లు కూడా నిరంతరం పీల్చుతూనే ఉంటరు. పహల్గాం, యూరి, చార్ధామ్ సహా కశ్మీర్ ఇతర ప్రాంతాల్లో దాడుల వెనుక ఉన్న మనస్తత్వం ఇదే. 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించి కేంద్ర రక్షణ శాఖ వెల్లడించిన విషయాలను మనం ఎలాంటి ప్రశ్నలు లేకుండా స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. భావోద్వేగాలకు లోనై సైన్యానికి ముప్పు కలిగే స్థాయిలో బాహాటంగా, బాధ్యతారహితంగా సోషల్ మీడియాలో రాయవద్దని కూడా రక్షణ శాఖ ఆదేశాలు ఇచ్చింది. పూనకాలతో ఊగిపోయే మన వాట్సాప్ యూనివర్సిటీ బ్యాచ్‌లు ఇది గమనించాలి.

సశక్తమైన భారత్ ఈసారి త్రివిధ దళాలను మోహరించి ఉగ్రవాదాన్ని అష్టదిగ్బంధనం చేసింది. అత్యంత క్రూరుడైన మసూద్ అజహర్ కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయింది. కశ్మీర్ లోయలో ఎంతోమంది అమాయక ప్రజల ప్రాణాలు తీసిన కరుడుగట్టిన ఉగ్రవాది అజహర్. యునైటెడ్ నేషన్ 'కౌంటర్ రిటాలియేషన్'ను హక్కుగా అన్ని దేశాలకు వర్తింపజేసింది. ఈ హక్కును మనం ఉగ్రవాద శిబిరాలను పేల్చివేయడానికి వాడుతున్నం. ఒకటీ అరా మినహాయిస్తే ప్రపంచ దేశాలన్నీ సంఘీభావంగా ఉన్నయంటేనే మనం ఎంత బాధ్యతగా ఉన్నమన్నది తెలుస్తున్నది. కాబట్టే, చైనా కూడా మిన్నకుండిపోయింది.

కేంద్రప్రభుత్వం చెప్పినట్టు మన శత్రువు టెర్రరిజం మాత్రమే. తీవ్రవాదులు చదువు, విద్య, ఉపాధి, జీవితం పట్ల ఆశయాలు, ఏ లక్ష్యాలు లేని క్రూరమృగాలు. అందరి జీవితం మరణంతో ముగిస్తే జిహాదీల జీవితం మరణం తర్వాత స్వర్గంలో మొదలవుతుందనే భావజాలంలో కూరుకుపోయిన ఉగ్ర మనస్తత్వాలు చేస్తున్న విధ్వంస చర్యల మీద, వాళ్ల ధ్వంసరచన మీద మనం సమర్థంగా విజయం సాధిస్తున్నం. తీవ్రవాద సంస్థలు స్త్రీలు, పిల్లలను షీల్డ్‌లుగా వాడుకుంటూ, జనావాసాల్లో ఉంటూ, మన దేశం మీద విధ్వంసకర దాడులకు పాల్పడుతున్నరు. అయినా మనం సంయమనం కోల్పోలేదు. సామాన్య ప్రజలు, ప్రార్థనా మందిరాల జోలికి పోకుండా టెర్రరిస్టు క్యాంపుల మీదనే దాడులు జరిపినం. ఈ యుద్ధ నేపథ్యంలో అంతర్జాతీయ విషయాలూ చర్చించుకోవాలి. అగ్రరాజ్యమనే పేరు శాశ్వత పరచుకునే లక్ష్యంతో అమెరికా నిరంతరం యుద్ధాలు ఎగదోస్తూనే ఉంటుంది. వాళ్లు ఎవరికీ మిత్రులు కాదు. రష్యాను అడ్డుకోవడానికి పాకిస్థాన్‌ను ఆర్మీ బేస్‌గా చేసుకొని, వాళ్ల అవసరాల కోసం పాకిస్థాన్‌కు అణు సాంకేతికత, ఎఫ్-16 యుద్ధ విమానాలు ఇచ్చింది. ఈ విమానాల్లో సగం పనిచేయవు. వాటి సాంకేతిక లోపాల మెయింటెనెన్స్ కోసం అప్పుడప్పుడు అమెరికా డబ్బులు ఇస్తుంది. ఈ మధ్య కూడా 400 మిలియన్ డాలర్లు ఇచ్చింది. ఇంత డ బ్బు ఇవ్వడానికి ప్రధాన కారణం పాకిస్థాన్‌ను పావుగా వాడుకొని ఇరాన్ మీద దాడులు చేయడానికి. ఇది మొన్నటి హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం వెనుక ఉన్న చీకటి కోణం.

పాకిస్థాన్‌కు సొంత తెగలను తెగనరకడం కొత్తేమీ కాదు. గతంలో జుల్ఫికర్ అలీ భుట్టోను ఉరితీసిన జనరల్ హక్ తన ఆర్మీని సిరియా, పాలస్థీనా ప్రజలను ఊచకోత కోయడం కోసం, అగ్రరాజ్యం తరఫున పంపించాడు. ఇంతటి రక్తచరిత్ర కలిగిన ఆర్మీ, ఇంతటి నమ్మకద్రోహం చేసే సైనిక అధికారులు ఈ భూమండలం మీద ఎక్కడా లేరు. ఇదంతా ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే పాకిస్థాన్ మిలటరీ అధికారులకు స్వపర తేడాలేమీ లేవు. వారు తమ సొంత ప్రజలను కూడా శత్రువులుగా చూస్తారు. దేశ విభజన పంపకాల్లో 76 శాతం సారవంతమైన భూములు తీసుకున్న పాకిస్థాన్.. ఈ రోజు పాపిస్థాన్‌గా మారిపోయింది. మిగిలిన 24 శాతం భూమి తీసుకున్న భారత్ నేడు అన్ని రంగాల్లో మేటి శక్తిగా ఎదిగింది. వాళ్లు పంచనదుల్లో రక్తం ప్రవహింపజేస్తమని బెదిరిస్తరు. ఆ భూమిలో బంగారం పండించడానికి మనం హలం పడుతం.

శాస్త్రీయ విద్యకు దూరమవుతున్న ఆటవిక మూకలు ఒక భారతదేశానికే కాదు, ప్రపంచానికీ ప్రమాదకరమే. విద్యే మన శక్తి, విద్యే మన ఆయుధం. ఏ వనరులు సంపూర్ణంగా లేని మన దేశం ఈ రోజు పరిపూర్ణంగా అవతరించడానికి కారణం విద్య మాత్రమే. వ్యక్తులే కాదు, దేశాలూ గుర్తింపు రాహిత్యంతో బాధపడుతూ ఉంటయి. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు డొల్ల వాదనలతో నగుబాటు అవుతున్న చందాన కొన్ని దేశాలు కూడా తమ పూర్వపు అస్తిత్వాన్ని కోల్పోయి, కొత్త సాంస్కృతిక ఒరవడిలో తమ ఐడెంటిటీ క్రైసిస్‌ను బయటపెట్టుకుంటూ ఉంటయి. ఇందుకు పాకిస్థాన్ కన్నా గొప్ప ఉదాహరణ ఇంకొకటి లేదు. భారతదేశం నుంచి మతపరమైన వాదనతో విడిపోయిన పాకిస్థాన్ తన గుర్తింపును మొదట్లో అరబ్ దేశాలతో పోల్చుకుంది. వాళ్లు తన్ని తరిమేశారు. తరువాత కాలంలో మాది ఉజ్బెక్ అజర్‌బైజాన్, తుర్క్‌మెనిస్థాన్ లీగ్ అన్నది. పాకిస్థాన్ పంజాబీ నాయకులు తమ మూలాలు టర్కీలో ఉన్నాయని ఇంకో వాదన తెచ్చారు. ప్రస్తుతం టర్కీతో ఫిక్స్ అయిపోయారు. పాకిస్థాన్ పంజాబీ బ్యాచ్ పూర్తిగా పాకిస్థాన్ రాజకీయాలు, ఆర్మీని శాసిస్తాయి. పాకిస్థాన్ అనే నైసర్గిక స్వరూపంలో బలూచ్, ఫష్తూన్, సింధీలు మైనారిటీలు అయిపోయా రు. ఈ ఆటలో పాకిస్థాన్ క్రూర క్రీడలకు మిగ తా ప్రాంతాలు బలైపోతూనే ఉన్నయి. కాబట్టే ఈ తెగలు ఇప్పుడు పాకిస్థాన్ ఆర్మీకి చుక్కలు చూపిస్తున్నయి. స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకుంటున్నయి. ఇందులో మనం ప్రధానంగా చర్చించుకోవాల్సింది టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్, ఇరాన్ మధ్యలో జరుగుతున్న ఖలీఫా ఆధిప త్య పోరాటం. ఇస్లాం పుట్టింది సౌదీలో. మొదట్లో సౌదీ తన ఆధిపత్యం ప్రదర్శించుకున్నది. తర్వాత కాలంలో మతతత్వా న్ని పక్కనపెట్టి ఆధునికత వై పు నడిచారు. ఒకానొక సమయంలో పాకిస్థాన్ అరబ్ రిప్రజెంటేషన్ కోసం పాకులాడింది. ఇదే సమయంలో ఇస్లామిస్ట్ ఫండమెంటల్ రాడికలిస్ట్ అయిన ఎర్డొగన్ టర్కీలో అధికారం చేపట్టాడు. ఆర్థికంగా బలమైన టర్కీ పాకిస్థాన్‌కు కశ్మీరి విషయంలో మద్దతిస్తూ, తన ఆధిపత్యం చెలాయిస్తూ వచ్చింది. తన దాయాది అయిన సిరియాలోని షియా అల్ బషర్ ప్రభుత్వాన్ని కూల్చడంలో ప్రధాన పాత్ర వహించింది. ఇప్పటి పాకిస్థాన్ ఆర్థిక దుర్భర పరిస్థితికి ఇస్లామిస్ట్ ఖలీఫా అయ్యే కోరిక కూడా ఒకటి. భారీ భూ కంపంలో భారత సహాయం పొందిన టర్కీ లాంటి దేశానికి ఎలాంటి కృతజ్ఞత లేదు. ఎర్డొగన్ ప్రభుత్వానికి ఇస్లామిజం తప్పి స్తే ఇంకో ఆలోచన లేదు. అదే బాటలో పాకిస్థాన్ ఉన్నది. ఒక టెర్రరిస్ట్ నేషన్‌గా గుర్తింపు పొందిన పాక్ ఏనాటికైనా నాలుగు ముక్కలవడం ఖాయం!

ఇప్పటికైనా పాక్ కాస్త తెలివి తెచ్చుకొని ఉగ్రవాదాన్ని తరిమేయడంలో భారత్‌తో కలిసి పనిచేయాలి. లేదంటే ఎన్నటికైనా పాకిస్థాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. సంయమనంతో, బాధ్యతతో మెలగవలసిందిగా సాటి భారతీయులకు మా సవినయ విజ్ఞప్తి. సామాజిక మాధ్యమాల మూసోద్వేగాలలో కొట్టుకుపోవద్దు. సౌత్ ఏషియాలో మనమే అందరికీ ఆదర్శం. కుత్సిత కుల, మత రాజకీయాలకు దేశాన్ని బలి కానివ్వొద్దు. ఏయే కారణాలతో పాకిస్థాన్‌ను విమర్శిస్తున్నామో, మనమూ వారిలా మారొద్దు. చైతన్యవంతమైన, సాంస్కృతిక విలువల పరిపుష్టితో విలసిల్లుదాం.

# కశ్మీర్ వివాదం పాక్‌కు యమపాశం

యాభై మూడేండ్ల క్రితం పాకిస్థాన్ చిత్తుచిత్తుగా ఓడిన 1971 యుద్ధానికి, రెండు దాయాది దేశాల మధ్య ప్రస్తుత ఘర్షణకు తేడాలు అన్నీ ఇన్నీ కావు. ఇప్పుడు పూర్తిస్థాయి యుద్ధంగా రూపుదిద్దుకుంటున్న 2025 వేసవి పోరు మాదిరిగా అప్పటి యుద్ధం పూర్తిగా కశ్మీర్ వివాదం నుంచి రాజుకోలేదు. అందుకే దాన్ని చాలా మంది బంగ్లాదేశ్ యుద్ధం అంటారు. కానీ ప్రస్తుతం పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ మొదలుపెట్టిన దాడుల్లో పాకిస్థాన్ మూణ్ణాళ్లకే చతికిలబడే పరిస్థితి వచ్చింది. చేవలేక పోయినా దుర్మార్గపు ఎత్తుగడలకు పాల్పడి పాకిస్తాన్ ఈ దుస్థితిని తనంతట తానే ఆహ్వానించింది. కేవలం మతం ఆధారంగా, ఇంకా చెప్పాలంటే భారత ఉపఖండంలో మతాన్ని జాతిగా వర్ణించి, వాదించి పుట్టిన దుందుడుకు దేశం పాకిస్థాన్. తన ఉనికికి పునాదిగా ప్రకటించుకున్న మతానికి కూడా గౌరవం ఇవ్వకుండా తూర్పు పాకిస్థాన్ (తూర్పు బెంగాల్) లోని బెంగాలీ ముస్లింలపై భాషా వివక్షతో 'పశ్చిమ పాకిస్తాన్ నాయకత్వం' క్రూరంగా వ్యవహరించింది. ఫలితం పాక్ ఎడమ భుజం తూర్పు పాకిస్థాన్ లేదా తూర్పు బెంగాల్ పాకిస్థాన్ శరీరం నుంచి తెగిపోయి బంగ్లాదేశ్‌గా అవతరించింది. రెండు అగ్రరాజ్యాల కనుసన్నల్లో నడిచిన ప్రచ్ఛన్న యుద్ధ ప్రపంచంలో రెండు భారత ఉపఖండ దేశాల మధ్య చివరగా జరిగిందే 1971 యుద్ధం. పుట్టినప్పటి నుంచీ ప్రచ్ఛన్న యుద్ధాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్న విఫల రాజ్యం పాకిస్థాన్. ఎవరి మాటా వినని 'రోగ్ స్టేట్'గా ప్రసిద్ధికెక్కింది ఈ సైనిక దేశం. మొదటి నుంచీ తన జనాభా నిష్పత్తికి అసమాన రీతిలో ఎక్కువ సైన్యాన్ని పెంచి పోషిస్తూ వస్తున్న పాక్‌లో దాని వల్ల సైన్యం, రాజకీయ నాయకులు, మతతత్వ శక్తులకే తప్ప ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదనే వాస్తవం ప్రపంచానికి తెలుసు. 1971 యుద్ధం నాటికే భారత్ అన్ని రంగాల్లో ఆధిపత్యం ప్రదర్శించడంతో ఆ ఏడాది వేసవిలో కేవలం 13 రోజులకే పాకిస్థాన్ సైన్యం భారత సేనలకు లొంగిపోయింది. అయితే అప్పటి నుంచీ కేవలం సైనిక బలగంతో, ఒక అగ్రదేశం, కొన్ని ఆసియా, పాశ్చాత్య దేశాల తోడ్పాటుతో ఎలాగైనా పూర్తిస్థాయి యుద్ధం చేయకుండానే అడ్డదారుల్లో ఇండియాను నిరంతరం గాయాలతో బలహీనం చేయాలని, 1947, 1965 యుద్ధాల్లో ఓటములకు ప్రతీకారం తీర్చుకోవాలని పాక్ అనుసరిస్తున్న వ్యూహాలు ఇప్పటికీ అమలవుతూనే ఉన్నాయి. కొన్ని ధూర్త శక్తులకు పాక్ భూభాగంలో శిక్షణ ఇచ్చి, కశ్మీర్‌లో ఉగ్రవాద చర్యలకు పాల్పడడానికి అక్కడి సైనికప్రజా ప్రభుత్వాలు దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నాల ఫలితమే ప్రస్తుత యుద్ధం. తన భూభాగంలో శిక్షణ పొందిన ఉగ్రవాదులతో పహల్గాం ఊచకోతలో 26 మందిని పొట్టనపెట్టుకున్న పాకిస్తాన్ ఆపరేషన్ సిందూర్‌తో విజయవంతంగా బుద్ధిచెప్పిన భారత సైనిక దళాలతో తల పడడానికి ప్రయత్నించడం దుస్సాహసం. దాదాపు 54 సంవత్సరాల తర్వాత జరుగుతున్న తాజా పూర్తిస్థాయి యుద్ధంలో పాకిస్థాన్ ఎవరూ ఊహించని విధంగా అన్నిచోట్లా ఓటములను, ఎదురుదెబ్బలను ఎదుర్కొంటున్నది. ఈ ఐదున్నర దశాబ్దాల్లో రక్షణపరంగా ఇండి యా తన వైమానిక దళం సహా యావత్తు రక్షణ వ్యవస్థను, సైనిక పాటవాన్ని ఎన్నో రెట్లు పెంచుకుందని గత మూడు రోజులుగా సాగుతున్న పోరాటం రుజువు చేస్తున్నది. కొద్ది రోజుల్లోనే భారత సేనలకు తిరుగులేని విజయాలు సొంతమవ్వడంతో ఎక్కడ చూసినా 'భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టం' గురించే చర్చ జరుగుతోంది. కొన్నేళ్ల క్రితం దేశవ్యాప్తంగా భారీ వరదలు, కోలుకోలేని ఆర్థిక సంక్షోభం ఫలితంగా పాక్ ప్రజలు కనీసం గోధుమ పిండి, పాలు కొనుగోలు చేయలేని స్థితికి చేరుకున్నారు. దశాబ్దాల రాజకీయ అస్థిరత అలాగే కొనసాగుతోంది. చాలాకాలంగా బద్ధ శత్రువులైన పాకిస్థాన్ ముస్లింలీగ్, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీలతో 2024 మార్చిలో ఏర్పడిన సంకీర్ణ సర్కారు ఇస్లామాబాద్‌లో కొలువుతీరిన అత్యంత బలహీన ప్రభుత్వం.

# అట్టహాసంగా ప్రారంభమైన సౌత్ ఇండియా అగ్ని కుల క్షత్రియ యువజన మహాసభ 2025 రథ యాత్ర.

## జెండా ఊపి ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర





**మే 11,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుచానూరులో స్థానికంగా ఉన్న రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సి ఆర్ రాజన్ స్వగృహం నుండి సౌత్ ఇండియా అగ్నికుల క్షత్రియ యువజన మహాసభ 2025యాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. రథయాత్రలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాల నుండి అగ్నికుల క్షత్రియ సభ్యులు పెద్ద ఎత్తున సి.ఆర్ రాజన్ ఇంటి వద్ద చేరుకున్నారు. రథయాత్రను ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ముందుగా సి ఆర్ రాజన్ నివాసం వద్ద చేరుకున్న మంత్రి కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వన్నెకుల క్షత్రియ వారు చిత్ర పౌర్ణమి నాడు తమిళనాడు మహాబలిపురంలో యువజన మహాసభను నిర్వహించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దాదాపుగా 13 సంవత్సరాల తర్వాత ఈ కార్యక్రమాన్ని పునః ప్రారంభించడం శుభ సూచకమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ కార్యాచరణలో రచించుకోవడానికి ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా విద్యాపరంగా ముందుకు వెళ్లడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని వివరించారు. అలాగే రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి



పెద్ద ఎత్తున అగ్నికుల వన్నీయ కుల క్షత్రియులు తమిళనాడులో జరిగిన కార్యక్రమానికి పాల్గొనన్నున్నారని తెలియజేశారు. 2011లో జరిగిన ఈ కార్యక్రమానికి అప్పట్లో 60 లక్షల మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు అని ప్రస్తుతం 2025లో జరిగే ఈ కార్యక్రమానికి దాదాపుగా కోటి మందికి పైగా పాల్గొనవచ్చునని అన్నారు. రథయాత్రను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ సెక్రటరీ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ పెరుమాళ్, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి , టిడిపి సీనియర్ నాయకులు శ్రీరాములు నాయుడు, పరాసరేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నీలకంఠం, బోర్డు మెంబర్ శేషాద్రి మురళి, వాసు, కార్తీక్ టిడిపి కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై పోరాటం జయప్రదం చేయండి

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ పిలుపు

**బద్వేల్ మే 11 (ప్రజా జ్యోతి న్యూస్)** పాఠశాలల పునః వ్యవస్థీకరణ, బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించిన సమస్యల పరిష్కారమై పాఠశాల విద్యాశాఖ అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా రేపు మే 12 న కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ తెలియజేశారు. విద్యా రంగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో ప్రతివారం విద్యాశాఖ అధికారులు సమావేశమై చర్చిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల్లో ఆందోళన కలిగిస్తున్న ప్రధాన సమస్యలపై విద్యాశాఖాధికారులు మాత్రం స్పందించకుండా, ఏకపక్షంగా చేపడుతున్న చర్యల వల్ల విద్యారంగం నష్టపోతుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం 3,4,5 తరగతుల విలీనం, జిఓ 117 పేరుతో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలు చేపట్టిందని, ఉపాధ్యాయుల సంఖ్య తగ్గించి పనిభారం పెంచిందని, ఫలితంగా 10 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయారని ఆరోపించారు. జిఓ 117 రద్దు చేస్తామని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వ బాటలోనే



ప్రయాణించడం విచారకరమన్నారు. క్రొత్తగా 779 హైస్కూల్సు అప్గ్రేడ్ చేయడం, 9652 మోడల్ ప్రైమరీ స్కూల్సు ఏర్పాటు చేయడం హర్షణీయమే అయినప్పటికీ హైస్కూల్సులో 54 మంది విద్యార్థులు ఉంటేనే 2వ పోస్టు కేటాయిస్తామనే వైఖరి తీసుకోవడం వల్ల ఉన్నత పాఠశాలల్లో వేలాది పోస్టులు ముఖ్యంగా గణితం, ఇంగ్లీషు స్కూలు అసిస్టెంట్ పోస్టులు సర్ ప్లస్ అవుతున్నాయన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్సుకు ప్రాధాన్యమిస్తూ ఫౌండేషన్ స్కూల్సు, బేసిక్ ప్రైమరీ స్కూల్సును నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ వైఖరి విద్యారంగానికి తీవ్ర నష్టం చేకూరుస్తుందని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాలల్లో 46 మంది విద్యార్థులు ఉంటే 2వ సెక్షన్ ఏర్పాటు చేయాలని, ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ స్కూల్సులో 1:20 ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించాలని, ఏప్రిల్ నాటి రోల్ ఆధారంగా పోస్టుల కేటాయింపు చెయ్యాలని, స్కూలు అసిస్టెంట్లను యుపి, హైస్కూల్సులోనే వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా 2021 తర్వాత రెండుసార్లు రేషనలైజేషన్ కు గురైన టీచర్లకు అదనపు పాయింట్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కంచని పక్షంలో మే 15వ తేదీన వేలాదిమంది ఉపాధ్యాయులతో విజయవాడలోని విద్యాభవన్ ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ పరిస్థితి తలెత్తకుండా విద్యాశాఖమంత్రి, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

# గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు చక్కటి సదావకాశం

**జమ్మువరం హైస్కూల్ మాజీ చైర్మన్ మంగళపూడి వెంకటేశ్వరరావు**

**కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్**

**వీరులపాడు, మే 11 – ప్రజా జ్యోతి** గ్రామీణ ప్రాంతంలోని క్రికెట్ క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి తీసుకువచ్చేందుకు మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్లు దోహదపడతాయి. కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసినందుకు జమ్మువరం హైస్కూల్ మాజీ చైర్మన్ మంగళపూడి వెంకటేశ్వరరావు ధన్యవాదములు తెలిపారు. జమ్మువరం గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో జరుగుతున్న వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో మూడు రోజు ఆదివారం మూడు మ్యాచులు జరిగాయి. ఈ మ్యాచులు వీక్షించేందుకు జమ్మువరం హైస్కూల్ మాజీ చైర్మన్ మంగళపూడి వెంకటేశ్వరరావు అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో మొత్తం 20 జట్లు పోటీ పడ్డాయని తెలిపారు. శుక్రవారం మూడు మ్యాచులు జరిగ్గా, శనివారం నాలుగు మ్యాచులు జరిగినట్లు తెలిపారు.అలాగే గ్రామాల పరిపూర్ణ వికాసం కోసం ఎంపీ కేశినేని శివనాథ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ పంచాయతీ కార్యక్రమం కూడా ప్రజలకు బాగా ఉపయోగపడుతుందన్నారు. ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సలహాలు, సూచనలు,సహకారంతో పంచాయతీ చాంపియన్స్ గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్వయం ఉపాధి అవకాశాలు ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలు గురించి తెలియజేయటంతోపాటు గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ టోర్నమెంట్ మూడు రోజు జరిగిన మొదటి మ్యాచ్ లో ఎమ్.ఎస్.కె యూత్ పోన్నవరం జట్టు పై కిషోర్ టీమ్ నందలూరు 12 పరుగుల తేడా విజయం అందుకుంది. ఇక రెండో మ్యాచ్ లో ఎన్.ఎఫ్.సి యూత్ జుజ్జూరు జట్టు వెల్లంకి వారియర్స్ జట్టు పై 26 పరుగుల తేడాతో గెలిచింది. మూడో మ్యాచ్ లో ఎ.ఎమ్.సి.సి 2 అల్లూరు జట్టు పై యువసేన ఓల్డ్ జమ్మువరం జట్టు 1 పరుగు తేడాతో విజయం సాధించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఛాంపియన్స్ యర్రంరెడ్డి ప్రదీప్ కుమార్ ,కట్టా సునీల్ , సింగి సురేష్ ,కొప్పుల రాము, ఆవులదొడ్డి హనుమంతరావు, కారం శీను, జమ్మువరం బోడవాడ గ్రామ నాయకులు క్రికెట్ అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని క్రికెట్ మ్యాచులు వీక్షించారు.





## టిడిపి సీనియర్ నాయకులు వెంగల్ రెడ్డి సహకారంతో మజ్జిగ వితరణ



**బద్వేల్ మే 11 (ప్రజా జ్యోతి న్యూస్)** వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదివారం అన్నా క్యాంటీన్ వద్ద ఉన్నటువంటి మంచినీటి చలివేంద్రం ఆవరణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి గారి సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని టిడిపి యువ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, శివ మొబైల్స్ వల్లం కొండు శివకుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య, చింతకుంట రవికుమార్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి చలివేంద్రానికి సహకరించడమే కాకుండా ఈరోజు మజ్జిగ వితరణకు సహకరించిన టిడిపి నాయకులు గుర్రంపాటి వెంగల్రెడ్డి గారిని చలివేంద్రం నిర్వాహకులు శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త రిపోర్టర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కుంభకోణంపై మంత్రి కొల్లు రవీంద్ర హాట్ కామెంట్స్




**మే 11,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** మద్యం కుంభకోణంలో అరెస్టులు తప్పవు, గత ప్రభుత్వం చేసిన తప్పులకు భారీ మూల్యం చెల్లించాల్సిందే అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర అన్నారు తిరుచానూరులోని రాష్ట్ర వన్నియకుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ సి.ఆర్.రాజన్ నివాసానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర విచ్చేసి,మహాబలిపురంలో వన్నియకుల క్షత్రియ మహా యువజన సభ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మద్యం కుంభకోణం సిట్ విచారణ పై హాట్ కామెంట్స్ చేశారు... మద్యం కుంభకోణం పై సిట్ విచారణ వేగవంతంగా చేస్తోందని, అందులోని నిందితులను చట్టపరంగా వదిలే ప్రసక్తే లేదని తెలిపారు. అలాగే, రాష్ట్రంలోని బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకుంటున్నామని, మద్యం పాలసీకి విరుద్ధంగా వ్యవహరిస్తే, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.భారతీయ మహిళల నుదుట ఉన్న సింధూరం తుడిచేసిన ఉగ్రవాదులను అంతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారని తెలిపారు.

## బిగ్ టీవీ ఛానల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్



**బద్వేల్ మే 11 (ప్రజా జ్యోతి న్యూస్)** బిగ్ టీవీ ఛానల్ రిపోర్టర్ జ్యోతి రాజు ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రొద్దుటూరు అభిలాష్ నేత్ర వైద్యశాల డాక్టర్ ఎస్ గురు అభిలాష్, ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ శిబిరంలో పలువురికి పలు రకాల చికిత్సలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు, మందులు, డ్రాప్స్ ను అందజేశారు,

ఈ కార్యక్రమంలో డాక్టర్ అభిలాష్ గారితో పాటు హాస్పిటల్ సిబ్బంది, నగేష్,చారులత, మని, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో మండే ఎండ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**ముదురుతున్న ఎండలు**

**జాగ్రత్తలతోనే ఉపశమనం**




**నందిగామ టౌన్, మే 11 – ప్రజా జ్యోతి** జిల్లాలో ఎండలు ముదురుతున్నాయి. మండే సూర్యుడికి జనం అల్లాడుతున్నారు. మేలో ఎండలు మరింత ఎక్కువగా ఉండనున్నాయి. ఉదయం తొమ్మిది గంటలైతే చాలు ఉక్కపోత, చెమటలతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వేసవి తాపాన్ని తట్టుకోలేక చల్లటి పదార్థాలు సేవిస్తున్నారు. మధ్యాహ్నం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదతున్నాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రాణాలకు ముప్పు తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వడ దెబ్బ తగలకుండా రైతులు, కార్మికులు, దినసరి కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పల్లె చెంతకు ఉచిత వైద్యం





**బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం**
**నిపుణులైన వైద్యులతో వివిధ రకాల వైద్య సేవలు**
**అధిక సంఖ్యలో తరలివచ్చిన గ్రామస్తులు**
**శిబిరాన్ని ప్రారంభించిన జెడ్పీటీసీ లోలుగు కాంతారావు**

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సరైన వైద్య సౌకర్యాలు అందక వైద్యం కోసం ప్రజలు పట్టణాల బాట పడుతుంటారు. ఈ మేరకు ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించేందుకు బిగ్ టీవీ ముందుకు వచ్చింది. శ్రీకాకుళం శశిధర్ హాస్పిటల్ సౌజన్యంతో ఆముదాల వలస నియోజకవర్గం , పొందూరు మండలం లోలుగు గ్రామం లో బిగ్ టీవీ మెగా మెడికల్ క్యా%శీ%ప్ నిర్వహించింది. రెండు తెలుగు రాష్ట్రాలలో బిగ్ టివి యాజమాన్యం ఆధ్వర్యం లో వందల సంఖ్యలో మెడికల్ క్యాంపులను ఒక్కరోజులో నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమదాలవలస నియోజక వర్గం పొందూరు మండలం లోలుగు గ్రామం లో నిర్వహిం చిన ఈ మెడికల్ క్యాంపు కు విశేషంగా స్పందన లభించింది. ఈ శిబిరాన్ని మండల జెడ్పీటీసీ లోలుగు కాంతారావు ప్రారంభించారు. గ్రామస్తులతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకు న్నారు.ఈ సందర్భంగా శశిధర్ హాస్పిటల్ కి చెందిన డాక్టర్ అన్నెపు శశిధర్ ( ఎం.డి ) తో పాటు నిపుణులైన వివిధ విభాగాలకు చెందిన వైద్యులు ఆధ్వర్యంలో వివిధ రకాల రక్తపరీకలు రోగులకు ఆసుపత్రి వైద్యులు మందులు అంద జేశారు. బిపి ,షుగర్ ,ఈసీజీ తో పలు రకాల వైద్యసేవలను అందించారు. మేజర్ ఆరోగ్య సమస్య ఉన్నవారికి శ్రీకాకుళం ఎమ్మార్వో ఆఫీస్ పక్కనే ఉన్న శశిధర్ హాస్పిటల్ కి రిఫర్



చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ లోలుగు కాంతారావు మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందుబా టులోకి తీసుకు రావడం మంచి విషయమని తెలిపారు. బిగ్ టీవీ ప్రజా సమస్యలను చెరవేయడమే కాకుండా ఇటువంటి మెడికల్ క్యాంపు లు నిర్వహించడం బిగ్ టీవీ సంస్థ సేవా దాతృత్వానికి నిదర్శనమని కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక్క రోజు లోనే వందల సంఖ్యలో మెడికల్ క్యాంపులు నిర్వహించడం గణనీయమని తెలిపారు. వేల రూపాయల ఖర్చుతో కూడుకున్న కార్పొరేట్ వైద్యాన్ని ప్రజల చెంతకే తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రజలు తమకు ఉన్న చిన్న చిన్న సమస్యలు ను అయినా తీవ్రంగా కాకుండా ఇటువంటి శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత మెడికల్ క్యా%శీ%పు నిర్వహించడ%శీ% పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్షుమ్ నాయుడు ,లోలుగు రామి నాయుడు , ఉపహార్ సంస్థ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ లోపింటి అప్పారావు , లో లు గు కామరాజు ,కెళ్ళ శ్రీరాములు ,గ్రామస్తులు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రాజాల చిట్టిబాబుకు

# అన్నవరం గ్రామ పెద్దలు సన్మానం

**ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బిఎస్సి ప్రసాద్** పొత్తిపాడు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిట్టిబాబు కు స్థానిక న్యాయవాది బత్తుల రవికుమార్ ఇంటి వద్ద గ్రామ పెద్దల సమక్షంలో సాలువతో, పూలమాలలుతో ఘనంగా సన్మానం చేశారు. %ూ+ూ% పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. పేదల పక్షాన నిలబడడం, సామాజిక స్పృహ కలగడం వలనే ఈ పదవి నాకు వరించింది అని చిట్టిబాబు పేర్కొన్నారు. ఈ సందర్బంగా బత్తుల రవికుమార్ మాట్లాడుతూ రెవిన్యూ కేసులు, పంచాయతీ రాజ్ కేసులు పారదర్శకంగా చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో కొండపల్లి అప్పారావు, బొబ్బరాడ్డ సత్య వరప్రసాద్, బొబ్బిలి వెంకన్న బాబు, తాటిపాక కృష్ణ, బత్తుల అప్పారావు, ఆకాశపు మల్లేశ్వరరావు, ముకే వీరబాబు, తాటిపాక శ్రీను, చింతపల్లి దాసు, కోగూరి రాజు, చామంతి శీను, ముప్పిడి నూకరాజు మల్లవరపు నాగరాజు బోడపాటి పెద్ద సోమరాజు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# చంద్రబాబు నాయుడువి కుటీల రాజకీయాలు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ప్రత్తిపాడు నియోజ కవర్గం** ఈ సంధ్బంగా ఆయన రాష్ట్రంలో మాజీమంత్రి విడు దల రజినీ పై పోలీసుల ప్రవర్తించిన తీరును ఖండించారు, పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు గురిపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలను పోలీసు వ్యవస్థతో కట్టడి చేయడమే పనిగా పెట్టుకుని చంద్రబాబుపరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. లేని లిక్కర్ స్కామును సృష్టించి అబద్ధపు ఆరోపణలను చూపిస్తూమాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చుట్టూఉన్న వారిపై కక్షలు తీర్చుకునే కార్యక్రమమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నారన్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో మహిళల పట్ల పోలీసులు అత్యంత ఆమానసీయంగా, నిబంధనలకు విరుద్ధంగా, వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు... మహిళల పట్ల పోలీసుల ప్రవర్తన చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభం నుంచి వివాదాస్పదంగానే ఉందని అన్నారు... కంతేరులో వైసిపి పార్టీకి చెందిన దళిత మహిళా ఎంపీటీసీని తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో 20 మంది పోలీస్ అధికారులతో దౌర్జన్యంగా, ఆమె రాత్రి సమయంలో ఉన్న వస్త్రాలను విడిచి చీర కట్టుకునే సమయం కూడా ఇవ్వని స్థితిలో రాష్ట్ర పోలీసులు అరెస్టు చేయడం అమానుషమని విమర్శించారు. కక్షపూరిత రాజకీయాలు చేయడం చంద్రబాబుకే సొంతమని. దీనికి నిదర్శనం చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడుదల రజనీ పట్ల సీఐ సుబ్బారాయుడు వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. పి ఎ అరెస్టుకుగల కారణాము తెలుపుమని అడిగితే, ఇష్టానురాజ్యాంగా వ్యవహరిస్తున్నారని, కనీసం మాజీ మంత్రికి ఇచ్చే గౌరవం ఎలాగూ ప్రస్తుత ప్రభుత్వానికి లేదని,మహిళా నేత పట్ల పోలిసులుతీరును రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని, మురళి రాజు పేర్కొన్నారు. సమాధానమివ్వని స్థితిలో కొందరు పోలీస్ అధికారులు శాసన సభ్యుల మెప్పుకు పనిచేస్తున్నారని మీరు పని చేసేది కార్పోరేట్ వ్యవస్థలో కాదని,పబ్లిక్ సెక్టార్లో అని దీన్ని గుర్తు చేసుకొని ప్రతి అధికారి తమ విధులు నిర్వహించాలని లేనియెడల రానున్న రోజుల్లో అక్రమాలకు పాల్పడిన ప్రతి అధికారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నిజాలు ఈరోజు కాకపోయినా ఏదో ఒక రోజు బయటకు వస్తాయని ప్రస్తుతం జరిగే పరిణామాలకు చంద్రబాబు బాధ్యత వహించాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలిన ప్రభుత్వం, తాము చేసే తప్పులను సోషల్ మీడియాలో ఖండిస్తే రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందంటూ విమర్శించారు. పోలీసులు చేసే ఈ దుర్మార్గాలను ఎల్లో మీడియా పత్రికల్లో వక్రీకరిస్తూ అదే చట్టం అనుకోవడం సిగ్గుచేటని దీనిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.కాలం ఎప్పుడూ ఒకేలాగా వుండదని. ప్రభుత్వాలే మారతాయని. అధికారులు ఇక్కడే పనిచేయాలని. ఆరోజు తప్పు చేసిన ప్రతి ఒక్కరిని చట్టం ముందు నిలబడతామని. ఏ ఒక్కరిని వదలబోమని ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు హెచ్చరించారు.

## పోలవరం పంచాయతీ సర్పంచ్ పొడుం పుష్ప తన భర్త కీర్తిశేషులు పొడుం. సీతారామయ్య జ్ఞాపకార్థం ఈ బస్ షెల్టర్




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 11** పోలవరం పంచాయతీ యడ్లగూడెం గ్రామం లో సర్వాంగ సుందరంగా నిర్మించిన క్రి. శే. పొడుం సీతారామయ్య బస్ షెల్టర్ ను పోలవరం డి.ఎస్.పి. ఎం. వెంకటేశ్వరరావు, ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలవరం పంచాయతీ సర్పంచ్ పొడుం పుష్ప తన భర్త కీర్తిశేషులు పొడుం సీతారామయ్య జ్ఞాపకార్థం ఈ బస్ షెల్టర్ తన సొంత ఖర్చులతో నిర్మించడం హర్షనీయమన్నారు. బస్ షెల్టర్ లో స్వతంత్ర పోరాట యోధుల చిత్రపటాలు పెట్టడంతో ఈ బస్టాండ్ లో కూర్చున్న ప్రయాణికులకు ప్రశాంత వాతావరణంలో కూర్చున్నట్లుగా ఉంటుందన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్ పొడుం పుష్ప కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బస్టాండ్ ఆవరణంలో డిఎస్పి వెంకటేశ్వరరావు, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి , వైసిపి మండల అధ్యక్షులు బుగ్గ. మురళీకృష్ణ, పంచాయతీ ఉప సర్పంచ్ కోరసిక. శ్రీను, బోర్డు సభ్యులు మాజీ ఉపసర్పంచ్ మంగిన. వెంకటరమణ,(కొండ) నారాయణరావు, అక్కబత్తుల. బుజ్జారావు, ,మురళీ కృష్ణ , పొడుం. శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లు సేల్స్ లేకపోవడంతో మూతబడిన గ్యాస్ సిలిండరీ గోడౌన్.




**మే.11. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండలంలో కాశీపట్నం( జి.సి. సి). గిరిజన సహకార కార్పొరేషన్ సంస్థద్వారా వినియోగదారులకుగ్యాస్ సరఫరా జరుగుతుంది. గత నెల రోజుల నుండి గ్యాస్ సరఫరా సక్రమంగా లేకపోవడం వలన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గతంలో ఎటువంటి నిబంధనలు లేకుండా గ్యాస్ కార్డు వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది. అయితే ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత కొన్ని కఠిన నిర్ణయాలు వలన గ్యాస్ వినియోగదారులు గ్యాస్ బండలను విడిపించుకునే పరిస్థితి లేదు. ప్రస్తుత నిబంధనల ప్రకారం గ్యాస్ కార్డు వినియోగదారుడు తప్పనిసరిగా వీకేవైసీ నమోదు చేసుకొని ఉంటే తప్ప గ్యాస్ బండ విడిపించుకోవాలి.కానీ జి.సి.సి కార్యాలయంలో ఈ కేవైసీ నమోదు చేసే నాధుడే లేకపోవడం వలనవినియోగదారులకు.ఇన్ని తిప్పలు దీంతో వినియోగదారులు విసుగు చెంది విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండల కేంద్రం నుండి వచ్చే గ్యాస్ బండలను విడిపించుకుని ఉపయోగించుకుంటున్నారు. అంతేకాకుండా సమాచారం కోసం జి.సి.సి గోడౌన్ కు వినియోగదారులు ఎప్పుడు వెళ్ళినా మూసే ఉంటుందని వినియోగదారులు వాపోతున్నారు. గోడౌన్ సిబ్బంది. ఏ ఒక్కరు అందుబాటులో ఉండరు.

## రహదారి కబ్జాపై ఎమ్మార్వో కు ఫిర్యాదు చేస్తాం

**మే.11.. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్** ప్రజా రహదారిని ఆక్రమించడమే కాకుండా గేట్లు వేసి అడ్డగించడం సొంతానికి వ్యాపారి ఉపయోగించడం పై అనంతగిరి ఎమ్మార్వో కు ఫిర్యాదు చేస్తామని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకుల చిట్టిబాబు. దేవుడు.శంకర్రావు. సుబ్బారావు తదితరులు ఆదివారం నాడు తెలిపారు ప్రజా రహదారి ప్రజలకుఉపయోగపడాలి తప్ప. భూయాపారుల సొంతానికికాదని అన్నారు. అనంతగిరి మండలంలో భూయాపారుల అరాచకాలు మితిమీరిపోతున్న సందర్భంలో. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## బిగ్ టివి, స్వర కె యం ఆర్ సౌజన్యంతో ఉచిత వైద్య సేవలు.

**ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**



**కంచికచర్ల, మే 11 - ప్రజాజ్యోతి** కంచికచర్ల మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామంలో పంచాయతీ కార్యాలయం నందు ఆదివారం బిగ్ టీవీ, స్వర కెయంఆర్ వారి సౌజన్యంతో నిర్వయించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో150 మంది వివిధ రకాల అనారోగ్యాలకి గురవుతున్న బాధితులకు సేవలందించారు.వైద్యులు అరవింద సూర్య, కిరణ్ భాష, ఈశ్వర ఆదిత్య, జి. అనూష, స్వరాజ్యం వీరమాచినేని రోగులను పరీక్షించారు. మధుమేహం, రక్త పోటు, బీపీ, షుగర్, టుడియకొ, ఉచితంగా చేశారు, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జగదీష్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగమ్మ దయతోనే సారెను సమర్పించాను








**మే 11,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** గంగమ్మకు సారే సమర్పించడం చాలా సంతోషకరంగా ఉంది అని యువ పారిశ్రామికవేత్త, సాయిరాం ఇంటరియర్స్ అధినేత చంద్ర శేఖర్ రాయల్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం తిరుచా నూరులో స్థానికంగా ఉన్న చంద్ర శేఖర్ రాయల్ స్వగృహం వద్ద నుండి సారే ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన స్వగృహం వద్ద గంగమ్మకు సతి సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సారె ను మేళ తాళాల మధ్య ఊరేగింపుగా తీసుకొని బయలుదేరారు. తిరుపతిలోని శ్రీ తాతయ్యగుంట గంగమ్మ వద్దకు సార్ అని తీసుకొని రాగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానించి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రాయల్ మాట్లాడుతూ మహిమాన్వితమైన తాతయ్య గుంట గంగమ్మకు సారెను సమర్పించడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గంగమ్మ దయతోనే సారిని సమర్పించగలిగానని అన్నారు. రాబోయే కాలంలో గంగమ్మ దయతో సమాజ సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలియజేశారు. సారే సమర్పణ కార్యక్రమంలో చంద్రశేఖర్ రాయల్ కుమారుల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నందగోపాల్ 3వ డివిజన్ తెలుగు యువత అధ్యక్షుడు,వెంకటేష్, ఎం సి రాయల్ యూత్ భక్తులు, పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం....కమనీయం...

### అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### కల్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చిన భక్తజనం





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండలం తండ్యాం పంచాయతీ శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. పురోహితులు గన్నవరపు రాంబాబు వేద మంత్రోర్చనల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.. కళ్యాణ మహోత్సవం లో భాగంగా ముందుగా స్వామి , అమ్మవారిని కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. అనంతరం స్వామివారిని ,అమ్మవారిని ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు. శుభ ముహూర్త సమయాన మంగళ వాయిద్యాలు , మేళ తాళాల నడుమ వేద మంత్రాలతో అర్చకులు జీలకర్ర బెల్లం కార్యక్రమాన్ని పూర్తి చేశారు.కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను, తలంబ్రాలను భక్తులకు అందజేశారు.

# దేశ రక్షణ కోసం అరసవిల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు

### నిర్వహించిన పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్ర మోహన్







**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేనపార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు దేశ రక్షణ కొరకు భారత వీరసైనికులు పోరాడుతున్న తరుణంలో వీరసైనికుల క్షేమాన్ని, విజయాన్ని కోరుతూ అరసవిల్లి పుణ్యక్షేత్రం శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఉన్న పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ , జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, జనసేన రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ , తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు సూర్యనారాయనుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శత్రుమూక లతో పోరాడుతున్న భారత సైన్యానికి , దేశానికి బలం చేకూరేలా ఆ భగవంతుని ఆశీసులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. శత్రు సైన్యాన్ని ఎదుర్కొని ,దేశాన్ని రక్షించే శక్తి మన దేశ సైనికులకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు డాక్టర్ విశ్వక్షేన్,దాసరి రాజు, కణితి కిరణ్ కుమార్,గేదెల చైతన్య, పొగిరి సురేష్ కుమార్,బలగ ప్రవీణ్, నిమ్మల నిబ్రం,ఉమ్మడి జనసేనపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భూపతి అర్జున్, జిల్లా ప్రధానకార్యదర్శిలు డాక్టర్ దానేటి శ్రీధర్, సంతోష్ పండా, జిల్లా కార్యదర్శిలు వడ్డాది శ్రీనివాస్, తాళాబత్తుల పైడిరాజు,బొంతు విజయకృష్ణ, జిల్లా సంయిక్త కార్యదర్శిలు కీర్తి సుశీల,హరి బాబు,వారాధి వరలక్ష్మి, చిట్టి భాస్కర్, జనసేన జానీ,జిల్లా ముఖ్యనాయకులు మెట్ట వైకుంతరావు, కోత పూర్ణచంద్రరావు,గొర్లె జగన్నాధం, పాండ్రంకి రాజేష్ నాయుడు, సిద్ధయ్య,మండలపార్టీ అధ్యక్షులు, అధిక సంఖ్యలో జిల్లా జనసేనసైనికులు,జిల్లా విరమహిళలు బొడ్డు మోహన్ లక్ష్మి, లత, కలగలక్ష్మి, హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు,

## ద్విచక్ర వాహనంపై పడి గాయాలు పాలైన వ్యక్తిని పరామర్శించిన జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 11** మండలం కొత్త పట్టిసీమ గ్రామం లో జనసైనికుడు ద్విచక్ర వాహనం పై పడి గాయాలు పాలయ్యాడు అని తెలుసుకున్న గ్రామ అధ్యక్షులు నాగిరెడ్డి నాగు చెప్పిన వెంటనే పోలవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు జి.వి.వి. సత్యనారాయణ (చిన్ని) వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పటం జరిగింది వారి తో పాటు పోలవరం మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల. సాయి కృష్ణమూర్తి,, గ్రామ అధ్యక్షులు నాగిరెడ్డి.నాగు,జనసేన నాయకులు గ్రామ పెద్దలు ఉన్నారు.

## బెల్ట్ షాపులు జోరు.. ప్రజలు బేజారు




**నందిగామ, మే 11 – ప్రజాజ్యోతి** చందర్లపాడు, నందిగామ మండలంలో జోరుగా బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయాలు భారీగా జరుగుతున్నాయి.ప్రతి గ్రామంలో రెండు నుండి ఐదు బెల్ట్ షాపులు బెల్టు షాపులను కట్టడి చేయలేని ఎక్సైజ్ శాఖ అధికారులు.ఎక్సైజ్ శాఖ అధికారులు అన్ని తెలిసిన అధికారులు చోద్యం చూస్తున్నారు.గతంలో గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉన్న నేపథ్యంలో గ్రామ మహిళలు ఎక్సైజ్ కార్యాలయంలో వద్ద ధర్నాలు చేసిన విషయం అందరికీ తెలిసిందే.బెల్ట్ షాపులను నిర్మూలించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.అధికారులు బెల్టు షాపులను నిర్మూలించకపోతే పై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## మామిడి తోట రైతులును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి





**వీరులపాడు, మే 11 ప్రజాజ్యోతి** వీరులపాడు మండల పరిధిలోని మామిడి తోట రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆదుకోవాలని వీరులపాడు గ్రామానికి చెందిన పాటిబండ్ల మల్లికార్జునరావు ఆదివారం ఆవేదన వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన రైతు మాట్లాడుతూ ఏడున్నర(7.50.) ఎకరాలు లో మామిడి ,సపోటా,20 వ సంవత్సరం నుండి సాగు చేస్తున్నాము.ఈ ఏడాది సుమారు ఆరు లక్షల రూపాయలు ఖర్చు అయినది ఇప్పటి వరకు 7000వేలు కూడా రాబడి రాలేదని తెలిపారు.గత నెల నుంచి గాలి వానలు రావటం వలన కాయలు రాలి పోయాయి.తెగులు వలన సరిగా కాపు కూడా కాయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది రైతులు పండించిన పంటలు లకు గిట్టు బాటు లేదు పండిన పంటలు కంది,మిర్చి, పెసర పుల్లశనగ ఇతర పంటలను కొనుగోలు చేసే వారే లేరు ఇకనైనా నష్టపోయిన రైతంగాన్ని గుర్తించి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పాటిబండ్ల మల్లికార్జునరావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## బిజివేముల స్వాతి కుటుంబ సభ్యుల సహకారంతో అనాధ వృద్ధులకు దుస్తులు పంపిణీ



**బద్వేల్ మే 11 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణం తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో ఉండే అనాధ వృద్ధులకు జీవి సత్రం, కొత్తపల్లి గ్రామానికి చెందిన బిజివేముల రవీంద్రారెడ్డి సతీమణి స్వాతి కుటుంబ సభ్యుల సహకారంతో పలువురికి దుస్తులు పంపిణీ చేశారు. వీటితోపాటు పండ్లు అల్పాహారము. చల్లని మజ్జిగను టిడిపి సీనియర్ నాయకులు కుడుగుంట్ల నరసింహనాయుడు, బిజివేముల రామిరెడ్డి,పోకల సుబ్బారెడీ సతీమణి సుజాత గారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్. తోకల జస్వంత్. అల్లంకొండ ధనలక్ష్మి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## టిడిపి కవిటం గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా గుబ్బల అప్పన్నస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఊడిగ శ్రీనివాసరావు**





**పోడూరు, మే 12, ప్రజాజ్యోతి న్యూస్ :** టిడిపి కవిటం గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గుబ్బల అప్పన్న స్వామి, ప్రధాన కార్యదర్శిగా ఊడిగ శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. గతంలో ఇదే పదవులు కలిగిన అప్పన స్వామి, శ్రీనివాసరావులు టిడిపి బలోపేతానికి ఎనలేని కృషి చేశారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేయగా ఆయన ఘన విజయానికి గ్రామ కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తల సమన్వయంతో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఘన విజయానికి కృషి చేయడంతో మరలా వీరిద్దరే ఆ పదవులకు అర్హులని గ్రామ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. దీంతో స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అధ్యక్షుడు అప్పన్న స్వామి ప్రధాన కార్యదర్శి ఊడిగా శ్రీనివాసరావులను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.

## టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటాం

## గంగాధర రెడ్డి, అప్పన్నస్వామి, శ్రీనివాసరావు

**కవిటంలో ప్రమాద బాధితుడికి రూ.20వేల ఆర్థిక సాయం**



**పోడూరు మే 12 ప్రజాజ్యోతి న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య ఏర్పడిన ఆదుకోవడం, అండగా నిలవడం మా పార్టీ ముఖ్య ఉద్దేశం అని టిడిపి ఆచంట నియోజకవర్గ సభ్యుడు మేడపాటి గంగాధర్ రెడ్డి, కవిటం టిడిపి గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు గుబ్బల అప్పన్నస్వామి, ఊడిగ శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గ్రామంలోని నల్ల వెంకయ్య చెరువుకు చెందిన బొంద వెంకటరావుకు టిడిపి గ్రామ కమిటీ తరపున రూ. 20 వేలు ఆదివారం అందజేశారు. నాయకులు గంగాధర్ రెడ్డి అప్పన్నస్వామి, శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని నమ్మే ఏకైక పార్టీ అన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడమే పార్టీ ముఖ్య ఉద్దేశమని, ఆ దిశగా పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. పార్టీ సభ్యత్వం ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి విధంగా కార్యచరణ చేపట్టారు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అడుగుజాడల్లో నడిచే విధంగా తోటి కార్యకర్త ప్రమాదానికి గురైన కారణంగా ఒకింత సాయంగా నిలవాలన్న లక్ష్యంతో గ్రామ కమిటీ తరపున ఆర్థిక సాయం ఆత్మసంతృప్తిని కలిగించిందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, నాయకులు పెనుమాక వీర్రాజు, తరపట్ల సురేష్, బ్రహ్మం, పాండురంగ, దుర్గాప్రసాద్, మేడపాటి రామకృష్ణారెడ్డి, వెలగల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆర్ అండ్ బి కల్వర్ట్ నిర్మాణానపనులను పరిశీలించిన ఎమ్మెల్యే పితాని.



**పోడూరు /పెనుమంట్ర, మే 11,ప్రజాజ్యోతి న్యూస్.** పెనుమంట్ర మండలం నెగ్గిపూడి శివారు నరసాపురం పెరవల్లి రహదారిపై నిర్మిస్తున్న కల్వర్టు పనులను ఆచంట ఎమ్మెల్యే మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం పనులను పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. రూ 59 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణం పనుల్లో నాణ్యతలలోపిస్తే ఉపేక్షించేది లేదని అధికారులకు హెచ్చరించారు. అలాగే పెనుగొండ బ్రిడ్జి నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలలో బడి పనిచేయాలని ఆదేశించారు. గత పాలకులు అభివృద్ధిని పక్కనపెట్టి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. .ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఇ జి. వర లక్ష్మి, జేఈ ప్రసాద్, ఏఈ యశ్వంత్ , పెనుమంట్ర మండల పార్టీ ప్రెసిడెంట్ తవనంపూడి శ్రీనివాస్ రెడ్డి గారు (బుల్ల),నెగ్గిపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గ్రామం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ చిర్ల బాలాజీ రెడ్డి, మారుటేరు గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కోణాల శ్రీనివాసరెడ్డి , వెలగల మల్లికార్జున్ రెడ్డి , కర్రీ అచ్యుత రామారెడ్డి , కడలి వెంకటేశ్వరరావు, బొక్క వెంకటరమణ, శ్రీనివాస్ , తేతలి రాజా రెడ్డి , సోమ సుందర్ రెడ్డి , కారేపల్లి భాస్కరరావు,షేక్ మహమ్మద్ అలీ , కడలి సుబ్రహ్మణ్యం , పిసిని అప్పలనాయుడు, సుబ్బరాజు, కట్టా బాలాజీ వసు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి రైల్వే స్టేషన్‌లో భద్రతా దళాల మాక్ డ్రిల్








**మే 12 (ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** భారత్ పాకిస్థాన్ ల మధ్య ఉద్రిక్తత తీవ్రస్థాయిలో చేరుకున్న నేపథ్యంలో ప్రయాణికులకు విపత్తి పరిస్థితుల్లో ఏవిధంగా నడుచుకోవాలో తెలియపరచడానికి, రైల్వే భద్రత దళం, రైల్వే పోలీస్ వారు తిరుపతి రైల్వే స్టేషన్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ మాక్ డ్రిల్ లో రైల్వే హెల్త్ యూనిట్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్, బాంబ్ డిటెక్షన్ డిస్పోజల్ స్క్వాడ్ టీమ్, ఫైర్ సేఫ్టీ టీమ్, డాగ్ స్క్వాడ్ టీమ్ పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఏదైనా అపాయం జరుగునని ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారం అందిన వెంటనే బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ టీము, డాగ్ స్క్వాడ్ టీమ్ ఏ విధంగా తనిఖీలు చేస్తాయో, అలాగే ప్రమాదవశాత్తు ఎవరైనా గాయపడినా, అస్వస్థతకు గురైనా, వెంటనే స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్, ఇతర భద్రతా దళాలు ఏ విధంగా బాధితులను వైద్య శిబిరాలకు తరలిస్తారో మాక్ డ్రిల్ ద్వారా ప్రయాణికులకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరాలకు చేరుకున్న బాధితులకు రైల్వే డాక్టర్ ద్వారా వైద్య చికిత్స ఏ విధంగా అందించబడుతుందో ఈ మాక్ డ్రిల్ ద్వారా ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్రయాణికులు ఎటువంటి విపత్తి పరిస్థితుల్లోనూ కూడా భయాందోళనలకు గురికాకూడదని, వారికి తక్షణ భద్రత వైద్య సదుపాయాలు కల్పించబడతాయని రైల్వే పోలీస్ మరియు రైల్వే భద్రత దళం వారు తెలియజేశారు. ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ సందీప్ మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత కొరకు రైల్వే విభాగం ఎల్లప్పుడు తగు చర్యలు తీసుకుంటుందని, రైల్వే పరిసరాల్లో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బృందాలు అప్రమత్తంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ సందీప్, రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ ఆశీర్వాదం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎన్.వి. రమణ, ఎస్ టి ఎఫ్ ఇన్స్పెక్టర్ పోతురాజు, బి డి టీం ఎస్ ఐ సుబ్బరాజు, ఎస్సైలు ధర్మేంద్ర రాజు, ఆర్ పి ఎఫ్ ఎస్. ఐ రాంబాబు, కాశిం, నదియా, మల్లికా మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా కె.ఎస్. జవహర్ నియామకం




**తాళ్లపూడి మండలం, మే11, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కె. ఎస్. జవహర్ ను నియమించిన సందర్భంగా తాడిపూడి గ్రామంలో అంబరాన్నంటిన సంబరాలు జిల్లా తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్స్ పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరం నుండి ఎమ్మెల్యేగా మరియు ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని తెలియజేశారు అంతే కాకుండా కొవ్వూరు నియోజకవర్గ ప్రజలకు పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లారని పార్టీ కి ఎన్నో సేవలందించిన ఆయనకు ఈ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారుఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# విస్తృతంగా పోలీసుల తనిఖీలు





**పొందూరు, ప్రజా జ్యోతి న్యూస్ :** ఇండియా పాకిస్తాన్ సరిహద్దులో యుద్ధ వాతావరణం నెలకొనడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో పోలీసులు విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ ,రైల్వే స్టేషన్ పరిధిలో స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ తన బృందం తో మాదక ద్రవ్యాలు , అనుమానస్పద వ్యక్తులు , అనుమానస్పద వస్తువులు , అసాంఘిక కార్యకలాపాలు పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల భద్రతే తమ లక్ష్యమని అదే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# ప్రవాస భారతీయుడు సైన్యానికి 5 లక్షల విరాళం

**బాపట్ల మే 11 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల జిల్లా చీరాల వాస్తవ్యుడు సైనికుల సహాయ నిధికి 5 లక్షల విరాళం అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. చీరాల పట్టణానికి చెందిన ప్రవాస భారతీయుడు యూఎస్ఏ లో నివాసముంటున్నారు. అతడు 5 లక్షల రూపాయల సైనిక సహాయనిధికి అందే విధంగా చూడాలని తెలిపి చెక్ ను చీరాల పట్టణ సిఐ సుబ్బారావు ద్వారా శనివారం జిల్లా ఎస్పీకి అందజేసినారు. ఎస్పీ మాట్లాడుతూ భారత సైనికులు దేశ భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారన్నారు. వారిని గౌరవించడమే కాదు, ఇటువంటి విపత్కర సమయాల్లో సాయంగా నిలవడం ప్రతి పౌరుడి బాధ్యతని తెలిపారు. ఈ సందర్భంలో బాపట్ల జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐ చూపిన ఉదారత అభినందనీయమని కొనియాడారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ దేశానికి సేవ చేయాలనే తపన వారి చర్యలో స్పష్టంగా కనిపిస్తుంద న్నారు. ఇలాంటి విరాళాలు అందించేవారు ఇతరులకు ప్రేరణ గా నిలుస్తారన్నారు. బాపట్ల జిల్లా పోలీస్ విభాగం వారి దేశభక్తికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతోం దన్నారు. ఇంతటి విరాళం ఇచ్చినప్పటికీ అతని యొక్క వివరాలను బహిర్గతం చెయ్యకపోవడం అతని యొక్క నిరంబడతకు నిదర్శనమన్నారు.





## ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు



**బాపట్ల మే 11 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లాలోని రైల్వే స్టేషన్ లు, బస్టాండ్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఆదివారం జిల్లా పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు సాయంత్రం 4:00 గంటల నుండి 6:00 గంటల వరకు జరిగాయి. పోలీస్ జాగిలాలను కూడా తనిఖీలలో వినియోగించడం జరిగింది. బాపట్ల, చీరాల రైల్వే స్టేషన్ లలో, రైల్వే ట్రాక్ ల వెంట జాగిలాలతో తనిఖీలు చేయడం జరిగింది. పార్సిల్ లను, లాగేజీలలో అనుమానాస్పద వస్తువులను గుర్తించేందుకు జాగిలాలచే తనిఖీ చేయించారు. అనుమానాస్పద వ్యక్తుల చొరబాటును నిరోధించి, నిషేధిత, పేలుడు పదార్థాల అక్రమ రవాణాను అడ్డుకోవడమే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ తనిఖీలను నిర్వహించడం జరిగింది. శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లే విధంగా సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే అవకాశం ఉన్న అసాంఘిక శక్తులను గుర్తించేందుకు పోలీసు బృందాలు ఆకస్మికంగా ఆయా ప్రదేశాల్లోకి ప్రవేశించి అనుమానితుల లగేజీలు, బ్యాగులు, ఇతర వస్తువులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వారి యొక్క గుర్తింపు కార్డులు, ప్రయాణం గమ్యం, ఉద్దేశ్యం వంటి వివరాలను సేకరించారు.

## తుడా చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి.



**మే 11,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** కార్పొరేషన్ చైర్మన్ లను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తూ వస్తోంది. ఈ క్రమంలో ఆదివారం విడుదలైన జాబితాలో తుడా చైర్మన్ గా రియాల్టర్ డాలర్ సంస్థ చైర్మన్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్ దివాకర్ రెడ్డికి పట్టం కట్టారు. ఈ సందర్భంగా డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడే ప్రతి కార్యకర్తను ఆదుకోవడంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ ఎప్పుడు ముందంజలో ఉంటారని అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవినిచ్చిన నారా చంద్రబాబునాయుడు కు నారా లోకేష్ కు ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఛానల్ లో చూడాలి నిలబెడతానని స్పష్టం చేశారు.

## మిస్ వరల్డ్ పోటీలకు వ్యతిరేకంగా మహిళల ధర్నా

**హైదరాబాద్:** పాశ్చాత్య సంస్కృతి అయిన మిస్ వరల్డ్ పోటీలను నిరసిస్తూ వివిధ మహిళా సంఘాల నేతలు గచ్చిబౌలి స్టేడియం వద్ద శనివారం సాయంత్రం మెరుపు ధర్నా నిర్వహించారు. మిస్ వరల్డ్ వేడుకల ప్రారంభోత్సవం సమయంలో భారీ బందోబస్తు ఉన్నా పోలీసుల కళ్లు గప్పి స్టేడియం ప్రధాన ద్వారం సమీపంలోని ప్రధాన రహదారి వద్దకు చేరుకోవడం గమనార్హం. గచ్చిబౌలి స్టేడియం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా రోప్‌తో పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం వారిని వాహనంలో మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. యుద్ధ మేఘాలు కమ్ముకున్న ఉద్విగ్న భరితమైన పరిస్థితుల్లో అందాల పోటీలను నిర్వహించడమేంటని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానా దివాళా తీసిందని చెబుతూనే రూ.200 కోట్లు ఖర్చుపెట్టి మిస్ వరల్డ్ పోటీలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. నిరసన కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నేతలు వి.సంధ్య, ఝాన్సీ, అనురాధ, ఐఎఫ్‌టీయూ అరుణ, మహేష్, నాగరాజు, వివిధ మహిళా సంఘాల నేతలు ఎడ్ల జయ, రాణి, జయసుధ, సావిత్రి, సవిత, శ్రీఏదేవితోపాటు సింహాద్రి, రవి పాల్గొన్నారు.

## హరీష్ నోట... చంద్రబాబు మాట...
## టీడీపీ బాధ్యతలా

**మెదక్ :** ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణపై దృష్టి పెట్టారా? టిడిపిని బలోపేతం చేయాలని చూస్తున్నారా? టిడిపి రాష్ట్ర పగ్గాలు సమర్థవంతమైన నేతకు అప్పగించాలని భావిస్తున్నారా? ఇప్పటికే ఆ నేత దొరికారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఏపీలో మాదిరిగా తెలంగాణలో సైతం బిజెపితో జతకట్టాలని చంద్రబాబు చూస్తున్నారు. అంతకుముందు సరైన నేతకు టిడిపి పగ్గాలు అప్పగించాలని భావిస్తున్నారు. గత కొద్దిరోజులుగా చేస్తున్న కసరత్తు తుది దశకు చేరుకుంది. కొద్ది రోజుల్లో టిడిపి రాష్ట్ర పగ్గాలు ఓ నేతకు అప్పగిస్తారని తెగ ప్రచారం నడుస్తోంది. 2023 తెలంగాణఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. కాసాని జ్ఞానేశ్వర్ కు టిడిపి రాష్ట్ర పగ్గాలు అప్పగించారు చంద్రబాబు. ఆయన చాలా క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీ కార్యక్రమాలను కూడా పెంచారు. అయితే ఇంతలో అప్పటి జగన్ సర్కార్ చంద్రబాబును అరెస్టు చేసింది. 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా చంద్రబాబు జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలోనే తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగడంతో.. టిడిపి పోటీకి దూరంగా ఉండి పోవాల్సి వచ్చింది. అయితే ఆ నిర్ణయంతో మనస్థాపానికి గురైన కాసాని జ్ఞానేశ్వర్ తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పారు. కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. దాని భర్తీపై చంద్రబాబు ఎప్పటికప్పుడు ఫోకస్ చేసినా.. నియామకం మాత్రం చేపట్ట లేకపోయారు.అయితే ఇటీవల చాలా రకాల పేర్లు తెరపైకి వచ్చాయి. నందమూరి సుహాసిని, అరవింద్ కుమార్ గౌడ్.. ఇలా చాలామంది ప్రముఖుల పేర్లు వినిపించాయి. అయితే ఇప్పుడు మాజీ మంత్రి హరీష్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బి ఆర్ఎస్ కు చెందిన హరీష్ రావు పార్టీ పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని.. అందుకే పార్టీ మారతారని.. తెలుగుదేశం పార్టీ పగ్గాలు అందిస్తే తీసుకుంటారని తెలంగాణలో కొత్త టాక్ మొదలైంది. అందుకు తగ్గట్టుగానే హరీష్ రావు ఇటీవల చంద్రబాబును పొగుడుతున్నారు. చాలా వేదికల వద్ద చంద్రబాబు గొప్పతనం ప్రస్తావిస్తున్నారు. దీంతో హరీష్ రావు తెలుగుదేశం పార్టీలో చేరడం ఖాయమని ఒక ప్రచారం అయితే మాత్రం జరుగుతోంది. తొలు త హరీష్ కుమార్ బిజెపిలోకి వెళ్తారని టాక్ నడిచింది. కానీ అక్కడకు వెళ్తే సాధారణ గౌరవం మాత్రమే దక్కుతుందని.. టిడిపిలోకి వెళ్తే నాయకత్వ బాధ్యతలు ఇస్తారని ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.ఇటీవల బిఆర్ఎస్ ఆవిర్భావ సభ జరిగిన సంగతి తెలిసిందే. కానీ అక్కడ హరీష్ రావుకు ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు. కనీసం ప్రాంగణంలో హరీష్ రావు ఫోటో కూడా ఏర్పాటు చేయలేదు. ఒకప్పుడు పార్టీలో ట్రబుల్ షూటర్ గా ఉంటూ.. కెసిఆర్ కు అండగా ఉండేవారు హరీష్ రావు. కానీ క్రమేపి కేటీఆర్ ప్రాముఖ్యత పెరుగుతోంది. మరోవైపు టిఆర్ఎస్ పరిస్థితి కూడా మెరుగుపడడం లేదు. వచ్చే ఎన్నికల్లో బిజెపి వైపు ప్రజలు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఏపీలో పొత్తు వర్కౌట్ కావడంతో బిజెపి తెలంగాణలో సైతం తెలుగుదేశం పార్టీతో జతకట్టే అవకాశం ఉంది. ఇటువంటి సమయంలో టిడిపిలో చేరితే రాష్ట్ర పగ్గాలు అందుకోవచ్చు. బిజెపితో కలిపి అధికారాన్ని పంచుకోవచ్చు. అందుకే హరీష్ రావు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# నిరుద్యోగులకు కొత్తచిక్కు..

## గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల భర్తీ లేనట్టేనా?

హైదరాబాద్

గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు స్టే నేపథ్యంలో ఇప్పుడు ఓ కొత్త చిక్కువచ్చిపడింది. గ్రూప్-1 పోస్టులతోపాటు గ్రూప్-2తోపాటు, గ్రూప్-3 పోస్టుల భర్తీపైనా ఈ ఎఫెక్ట్ పడేలా కనిపిస్తున్నది. ఈ స్టేను ఎత్తివేసేందుకు ఇటీవల కోర్టు నిరాకరించింది. జూన్ 11కు కేసు విచారణను వాయిదా వేసింది. అప్పటి వరకు స్టే ఉండటంతో గ్రూప్-1 పో స్టుల భర్తీ నిలిచిపోయినట్టే. దీంతో పరోక్షంగా గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల భర్తీ కూడా ఆగిపోయినట్టే. ఎందుకంటే, గ్రూప్-1 అంశం ఏదో ఒకటి తేలితేనే గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల భర్తీ ఓ కొలిక్కిరానున్నది.



**చిక్కుముడి ఇక్కడే..**

ఉద్యోగాల భర్తీలో పోస్టులను ఆరోహణ (ఎగువ నుంచి దిగువకు) క్రమంలో భర్తీచేస్తామని టీజీపీఎస్సీ పలుమార్లు ప్రకటించింది. పెద్ద హోదా గల ఉద్యోగాలను ముందు భర్తీచేసి, ఆ తర్వాత చిన్న క్యాడర్ ఉద్యోగాలను వరుస క్రమంలో భర్తీచేయడం ఈ విధానం ప్రత్యేకత. పోస్టులు బ్యాగ్‌లాగ్ కాకుండా ఉండేందుకు ఈ విధానాన్ని అనుసరిస్తామని కమిషన్ తెలిపింది. వాస్తవానికి పోస్టుల భర్తీలో అవరోహణ క్రమాన్ని (మొదట కింది క్యాడర్ పోస్టులను నింపి, ఆ తర్వాత పై క్యాడర్ పోస్టులను భర్తీచేయడం) పాటిస్తే.. కింది క్యాడర్‌లో పోస్టులు బ్యాక్‌లాగ్ అవుతున్నాయి. సాధారణంగా మెరిట్ అభ్యర్థులే అక్కడా, ఇక్కడా టాపర్లుగా ఉంటున్నారు. ఉదాహరణకు గ్రూప్-3 ఉద్యోగాలను మొదట నింపి, ఆ తర్వాత గ్రూప్-2 పోస్టులను నింపితే.. గ్రూప్-3 పోస్టులు బ్యాక్‌ల్యాగ్ అవుతాయి. దీంతో ఆరోహణ క్రమంలో మొదట గ్రూప్-1, ఆ తర్వాత గ్రూ ప్-2, చివరగా గ్రూప్-3 పోస్టులను భర్తీచేయాలన్న ఆలోచనలో టీజీపీఎస్సీ ఉన్నది. గ్రూప్-1పై హైకోర్టులో విచారణ సమయంలో టీజీపీఎస్సీ కూడా ఇదే వాదనలు వినిపించింది. గ్రూప్-1 ప్రక్రియ ఆగిపోతే దాని ప్రభావం గ్రూప్-2, గ్రూప్-3పై పడుతుందని, కాబట్టి ఏదో ఒకటి తేల్చాలని కోర్టును అభ్యర్థించింది. కానీ, కోర్టు ఈ వాదనలను తిరస్కరించింది.

**మరికొంతకాలం ఆగాల్సిందే..**

కోర్టులో ఉన్న ఈ వ్యవహారం ఇప్పట్లో ముగుస్తుందా? అంటే అనుమానంగానే ఉన్నది. ఎవరికి అనుకూలంగా తీర్పువచ్చినా మరో పిటిషనర్ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించే అవకాశముంది. తీర్పు వ్యతిరేకంగా వచ్చిన పిటిషనర్ సుప్రీంకోర్టుకు కూడా వెళ్లే అవకాశాలు లేకపోలేదు. తమకు వ్యతిరేకంగా తీర్పు వస్తే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఇప్పటికే నిరుద్యోగ జేఏసీ నేతలు అంటున్నారు. మొత్తానికి మూణ్నాలుగు నెలల సమయం పట్టినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇప్పటికే గ్రూప్-2, గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ లిస్టు (జీఆర్‌ఎల్) కూడా విడుదలైంది. జీఆర్‌ఎల్ ఆధారంగా పోస్టులు, రోస్టర్ ప్రకారం ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించాల్సి ఉంది. మొత్తంగా గ్రూప్-1 పోస్టుల భర్తీ ప్రక్రియ ఓ కొలిక్కి వస్తేనే.. ఈ రెండు ముందుకుసాగే అవకాశాలు ఉండటంతో గ్రూప్-2, గ్రూప్-3 టాపర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కళ తప్పిన గాంధీగంజ్ !

**కామారెడ్డి:** ఒకప్పుడు కామారెడ్డి గంజ్ (గాంధీ గంజ్) అంటే.. పేరున్న మార్కెట్. ఏటా రూ.వందల కోట్ల విలువైన బెల్లం వ్యాపారంతో ఘనకీర్తి సాధించింది. కామారెడ్డి పట్టణానికి చుట్టుపక్కల ఉన్న మెదక్, సిద్దిపేట, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాలకు చెందిన రైతులు కూడా ఇదే మార్కెట్‌కు వచ్చేవారు. ఎడ్ల బండ్లపై బెల్లం ముద్దలు తీసుకొచ్చి ఇక్కడి వ్యాపారులకు విక్రయించేవారు. బెల్లం వ్యాపారంతో మార్కెట్‌కు మంచి ఆదాయం సమకూరేది. అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ బీఎన్ రామన్ ఆధ్వర్యంలో.. స్థానిక గంజ్ వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యావేత్తలు అందరూ కలిసి విద్యారంగ అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించారు. గంజ్‌లో జరిగే క్రయ విక్రయాలపై కొంత సెస్సును విద్యారంగం కోసం వసూలు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగానే అప్పట్లో 267 ఎకరాల మేర భూమిని సేకరించి.. అందులో భారీ భవనాన్ని నిర్మించారు. ఆ భవనమే ప్రస్తుత ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల. గంజ్ ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు కూడా నిర్వహించేవారు. ఇదంతా గతం. అప్పట్లో ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రభుత్వం.. బెల్లంపై విధించిన ఆంక్షలతో బెల్లం వ్యాపారం దెబ్బతింది. నల్లబెల్లం అంటూ కేసులు పెట్టడంతో వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. బెల్లం కొనుగోళ్లు లేకుండా పోయాయి. రైతులు బెల్లం వండలేని పరిస్థితి ఏర్పడింది. తరువాత దివంగత సీఎం వైఎస్సార్ బెల్లంపై ఆంక్షలు ఎత్తివేసి రైతులకు అండగా నిలిచారు. ఆయన హయాంలో బెల్లం తయారీతో పాటు వ్యాపారం పుంజుకుంది. కానీ వైఎస్సార్ మరణంతో మళ్లీ బెల్లానికి కష్టాలొచ్చాయి. తరువాత బెల్లంపై ఆంక్షలు మరింత పెరిగి బెల్లం తయారీ లేకుండా పోయింది. దీంతో గంజ్ ఉనికి కోల్పోయింది.

**ఉనికి కోల్పోయిన గంజ్**

బెల్లంతో పాటు ఇతర పంటల కొనుగోళ్లు పెద్ద ఎత్తున జరిగేవి. ఏటా రూ.వందల కోట్ల వ్యాపారం నడిచేది. అప్పుడు గంజ్ కళకళలాడుతూ ఉండేది. బెల్లంపై ఆంక్షలతో గంజ్



వ్యాపారం దెబ్బతినిపోయింది. బెల్లం దందా నడిచిన అడ్తి దుకాణాల్లో ఇతర వ్యాపారాలు వచ్చాయి. గంజ్‌కు సంబంధించి బెల్లం కొనుగోళ్లు చేసిన షెడ్లు కూడా కనుమరుగయ్యాయి. మూడేళ్ల కిందట ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసమంటూ షెడ్లను తొలగించడంతో గంజ్ రూపు కోల్పోయింది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం కూడా పిల్లర్ల వద్దే నిలిచిపోయింది. గంజ్‌లో మిగిలిందల్లా మార్కెట్ కమిటీ కార్యాలయం, కొన్ని షెడ్లు మాత్రమే. దీంతో గంజ్ ఉనికి లేకుండా పోయిందనే చెప్పాలి. అప్పట్లో నిత్యం గంజ్‌కు వేలాది మంది రైతులు వచ్చేవారు. పంటల సీజన్‌లో అయితే ఎడ్ల బళ్లు వరుస కట్టేవి. పంట ఉత్పత్తులను తీసుకువచ్చి వ్యాపారుల వద్ద అమ్మేవారు.

**వ్యాపారులు, రైతుల మధ్య మంచి అనుబంధం**

బెల్లం దందా నడిచిన కాలంలో రైతులు, వ్యాపారులకు మధ్యన మంచి అనుబంధం ఉండేది. రైతులు పంట పెట్టుబడి కోసం వ్యాపారుల వద్దే అప్పు తీసుకునేవారు. పంట చేతికందిన తరువాత ఆ పంటను అదే వ్యాపారులకు అమ్మేసి, అప్పు పోను మిగతా డబ్బులు తీసుకునేవారు.

రైతు ఇంట్లో పెళ్లిళ్లు ఉన్నా, ఇళ్లు కట్టుకున్నా సరే వ్యాపారులు అండగా నిలిచేవారు. వ్యాపారులు, రైతుల ఇళ్లలో పండుగలు, ఫంక్షన్లు, పెళ్లిళ్లకు ఒకరినొకరు ఆహ్వానించుకునేవారు. రైతులు, వ్యాపారుల మధ్య మంచి అనుబంధం ఉండేది. గంజ్ వ్యాపారాలు దెబ్బతిన్న తరువాత రైతులు రావడమే నిలిచిపోయింది. వ్యాపారులు కూడా ఇతర దందాల వైపు మళ్లారు.

# కల్లు రవాణాపై ఆంక్షలేమి లేవు

**నల్గొండ :** తెలంగాణ సంస్కృతిలో కల్లు ఒక భాగం. చాలా మంది తాటి, ఈత కల్లును ఇష్టంగా తాగుతుంటారు. కొందరు దాన్ని వ్యసనం అంటే.. మరికొందరు అలవాటు పడిన ఓ సాంప్రదాయం అంటుంటారు. ప్రకృతి ప్రసాదించిన అమృతమని చెబుతుంటారు. పట్టణాల్లో నివసించేవారు సైతం పల్లెటూళ్ల నుంచి వచ్చే తమ బంధువులు, స్నేహితుల ద్వారా కల్లును తెప్పించుకుంటుంటారు. అయితే ఇలా తీసుకొచ్చే క్రమంలో కొన్నిసార్లు ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ వెహికల్స్‌లో అయితే ఓకే కానీ.. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అయిన ఆర్టీసీ బస్సుల్లో కల్లును తీసుకెళ్లొచ్చా..? ఇదే విషయంపై ఓ మహిళ యవ్వారం చర్చకు దారి తీసింది.నల్గొండ జిల్లా కట్టంగూరుకు చెందిన ఓ మహిళ కల్లు బాటిళ్లతో నల్గొండ బస్సు ఎక్కింది. అది గమనించిన డ్రైవర్, కండక్టర్ బస్సులోకి కల్లు తీసుకురాకూడదని చెప్రారు. కల్లు బాటిళ్లు తీసుకెళ్లకూడదంటూ ఆమెను మధ్యలోనే దింపేశారు. దీంతో సదరు మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా ఆ బస్సుకు అడ్డుగా నిలబడి నిరసన వ్యక్తం చేసింది. ఇది తమ ఊరిలో చేసే సాంప్రదాయమని.. పుట్టిన రోజు సందర్భంగా కల్లు తీసుకెళ్తున్నానని వెల్లడించింది. కల్లు తీసుకెళ్తుంటే.. నువ్వెవ్వరు నన్ను ఆపేదంటూ కాసేపు హల్‌చల్ చేసింది. సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను శాంత పరిచారు. అనంతరం బస్సు అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయితే అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్టీసీ బస్సుల్లో కల్లు తీసుకురాకూడదనే రూల్ ఏమైనా ఉందా..? కల్లును బస్సులో తీసుకుపోవడాన్ని ప్రభుత్వం నిషేదించిందా? తెలంగాణలోని దానిని బ్యాన్ చేశారా..? ఈ విషయంలో ఆర్టీసీ యాజమాన్యం స్పందించాలని కొంతమంది నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇలా ఆ మహిళ యవ్వారం ఇప్పుడు కొత్త చర్చకు దారి తీసింది.ఇక రూల్స్ విషయానికొస్తే.. తెలంగాణలోని బస్సుల్లో కల్లు తీసుకెళ్లటం నిషేదం అంటూ స్పష్టమైన నిబంధనలు లేవు. సాధారణంగా ప్రయాణికులు తమ వ్యక్తిగత అవసరాల కోసం పరిమిత మోతాదులో తీసుకువెళ్లేందుకు అనుమతి ఉండవచ్చు. అయితే ఎక్కువ మె?త్తంలో తరలించడం చట్టవిరుద్ధం కావచ్చు. వాణిజ్యపరమైన ఉద్దేశ్యంతో కల్లును తరలించటం పైనా నిషేదం ఉండొచ్చు. పరిమిత మోతాదులో కల్లును తీసుకెళ్లినా.. ప్యాకింగ్ సరిగా ఉండాలి, ఇతరులకు అసౌకర్యం కలిగించకూడదు. అలాగే కల్లును అనుమతించే విషయంలో ఆర్టీసీ అధికారుల తుది నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. అయితే ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఎక్సైజ్ అధికారులు క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది.

# వేసవి నుంచి ఉపశమనం కోసం ఈ హిల్స్ స్టేషన్స్ బెస్ట్ ఎంపిక..



దక్షిణ భారతదేశంలో వేసవిలో ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో ప్రజలు సెలవు దినాలలో ఎక్కడికైనా వెళ్ళాలనుకుంటారు. వేడి నుండి ఉపశమనం పొందడంతో పాటు మీ బడ్జెట్‌లోనే ప్రయాణించగల అనేక ప్రదేశాలు ఉన్నాయని మీకు తెలుసా. వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి.

మున్నార్: దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

ఊటీ : ఉదకమండలం అని హిల్ స్టేషన్ల రాణి అని కూడా పిలుస్తారు. ఈ హిల్ స్టేషన్ కూడా చాలా అందంగా.. ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడ వాతావరణం పచ్చదనం, ప్రశాంతతతో మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. చాలా చక్కటి కలపతో చేసిన నివాసాలు డిఫరెంట్ అనుభవాన్ని ఇస్తాయి. వేసవిలో కూడా ఇక్కడ ఉష్ణోగ్రత చల్లగా ఉంటుంది. ఇక్కడ సందర్శించాల్సిన ప్రదేశాలు బొటానికల్ గార్డెన్, ఊు సరస్సు, దొడ్డబెట్ట శిఖరం.

కూర్గ్: ఇక్కడి పచ్చదనం, పర్వతాలు దీనిని స్వర్గంలా అందంగా కనిపించేలా చేస్తాయి. కూర్గ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాఫీ తోటలను అన్వేషించవచ్చు. జలపాతాలను కూడా ఆస్వాదించవచ్చు. వేసవిలో సందర్శించడానికి , విశ్రాంతి తీసుకోవడానికి ఇది సరైన ప్రదేశం. ఇక్కడికి వెళ్తే ఖచ్చితంగా అబ్బి జలపాతం, దుబారే ఎలిఫెంట్ క్యాంప్, రాజా సీటు సందర్శించండి.

పొన్ముడి: పొన్ముడి సౌత్‌లోని తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్. స్వచ్ఛమైన గాలిని , పచ్చదనాన్ని ఆస్వాదించగల ప్రదేశం. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, వన్యప్రాణులు, ప్రశాంతమైన లోయలకు అనువైనది. ఇక్కడ గోల్డెన్ వ్యాలీ, మినీ జలపాతాలు చూడదగ్గవి.


కున్నూర్: ఇది చాలా ప్రశాంతంగా, తక్కువ రద్దీగా ఉండే హిల్ స్టేషన్. ప్రశాంతమైన క్షణాలు గడపాలనుకుంటే కున్నూర్ ఉత్తమమైనది. ఇక్కడ టీ తోటలు, లాంగ్ డ్రైవ్‌లు, సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఇక్కడ కేసిమ్స్ పార్క్, డాల్ఫిన్స్ నోస్, లాంబ్స్ రాక్ సందర్శించదగినవి.

# కరాచీ హల్వా మన దేశంలో ఎలా అడుగు పెట్టిందో తెలుసా..



భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ ప్రతి సంతోషకరమైన సందర్భంలోనూ స్వీట్లు తింటారు. పాకిస్తాన్, భారతదేశం మధ్య యుద్ధం లాంటి పరిస్థితి ఉన్న ఈ సమయంలో ఒక స్వీట్ చాలా వైరల్ అవుతోంది. ఈ స్వీట్ పేరు కరాచీ హల్వా. భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక స్థానం ఉంది. రకరకాల స్వీట్స్ ఉన్నాయి. ఎటువంటి సందర్భంలోనైనా స్వీట్స్ కు ప్రత్యేక స్థానం ఉంది. కొంతమందికి ఆహారం తిన్న తర్వాత కూడా స్వీట్లు తినాలని కోరుకుంటారు. పండగలు, పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు వాటి సందర్భాల్లో ఇళ్లలో స్వీట్లు తప్పనిసరి. మన దేశంలో ప్రతి రాష్ట్రం, ప్రతి నగరం దాని సొంత ప్రత్యేకమైన స్వీట్లను కలిగి ఉంది. ఈ స్వీట్స్ భిన్నమైన రుచితో పాటు వాటి వెనుక కొన్ని ఆసక్తికరమైన కథలు కూడా ఉన్నాయి. అలాంటి ఒక తీపి వంటకం కరాచీ హల్వా. ఆ పేరు వినగానే ప్రజల మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏమిటంటే.. ఈ స్వీట్ పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి వచ్చిందా అని. అవును.. ఈ స్వీట్ పాకిస్తాన్ నుంచి భారతదేశానికి వచ్చింది. కరాచీ హల్వా చరిత్ర ఎంత ఆసక్తికరంగా ఉంటుందో.. భారతదేశంతో దాని సంబంధం కూడా అంతే ప్రత్యేకమైనది. ఈ స్వీట్ రంగు రంగులుగా జెల్లీలా ఉంటుంది. అంతేకాదు ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఈ రోజు మనం కరాచీ హల్వా అంటే ఏమిటి? దాని చరిత్ర ఏమిటి? భారతదేశంతో దీని ప్రత్యేక సంబంధం ఏమిటి అనే విషయాలను తెలుసుకుందాం. దీనితో పాటు.. ఈ కరాచీ హల్వాకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిస్తే ఎవరైనా సరే 'వావ్' అని అంటారు. కరాచీ హల్వాను మొక్కజొన్న పిండి, చక్కెర, నెయ్యి, డ్రై ఫ్రూట్స్ తో తయారు చేస్తారు. దీని ఆకృతి జెల్లీ లా ఉంటుంది. ఇది ఎరుపు, పసుపు , ఆకుపచ్చ రంగులలో తయారవుతుంది. ఈ హల్వా జీవిత కాలం సుదీర్ఘం అని చెప్పవచ్చు. ఈ స్వీట్‌ను 6 నెలల వరకు కూడా నిల్వ చేసుకోవచ్చు. కరాచీ హల్వా పాకిస్తాన్ సంప్రదాయ తీపి పదార్థం. అయితే భారతదేశంలో కూడా దీనికి ప్రముఖ స్థానం ఉంది. కరాచీ హల్వాను భారతదేశంలో బాంబే హల్వా అని పిలుస్తారు. దీని పేరు వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. నిజానికి ఈ హల్వాను కరాచీ నగరానికి చెందిన ఆయ కా హల్వాయ్ కుటుంబం భారతదేశానికి తీసుకువచ్చింది. దీనిని నేడు చందు హల్వాయ్ కరాచీ హల్వా అని పిలుస్తారు. దేశ విభజన తర్వాత చందు హల్వాయ్ ఈ హల్వాను ముంబైలో అమ్మడం ప్రారంభించాడు. క్రమంగా ఈ స్వీట్ ముంబై ద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాలకు వ్యాపించింది. నేడు స్వీట్ స్టాల్స్ లో హల్వా అమ్మకాలు సర్వ సాధారణం. పేరులో పాకిస్తాన్.. కానీ రుచిలో హిందూస్తాన్: ఈ మిఠాయికి కరాచీ పేరు పెట్టి ఉండవచ్చు, కానీ నేడు ఈ స్వీట్ భారతదేశంలోనే అధికంగా తయారు అవుతుంది. ఎక్కువ మంది దీనిని ఇష్టపడుతున్నారు. ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది: ఈ స్వీట్ కి మరింత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దీనిని దాదాపు 6 నెలల పాటు నిల్వ చేసి తినవచ్చు. అందుకే ప్రయాణా సమయంలో దీన్ని తీసుకెళ్లడం చాలా సాధారణం. కార్న్‌ఫ్లోర్ మ్యాజిక్: హల్వాను సుజీ రవ్వ, శనగ పిండి లేదా గోధుమ పిండి, మైదా పిండితో తయారు చేస్తారు. అయితే ఈ కరాచీ హల్వా తయారీకి కార్న్‌ఫ్లోర్‌ను ఉపయోగిస్తారు.

# ఫ్రిజ్‌లో మాంసం పెడుతున్నారా..?



మనలో చాలా మంది తమ అవసరానికి మించి మాంసం కొనుగోలు చేసి మిగిలిన భాగాన్ని ఫ్రిజ్‌లో నిల్వ చేస్తారు. అయితే ఇది జాగ్రత్తలు తీసుకోకపోతే ఆరోగ్యానికి హానికరమైనదిగా మారవచ్చు. నిపుణుల సూచనల ప్రకారం మాంసాన్ని కరెక్ట్ వే లో నిల్వ చేయకపోవడం వల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది.. ఇది మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఈ. కొలి (జుంఎష్ట్రవతీఅఎష్ట్రఖు ఉశీశ్రీఱ) అనే సూక్ష్మజీవి ఫ్రిజ్‌లో ఉంచిన మాంసం మీద చేరే ప్రమాదం ఉంది. ఈ బ్యాక్టీరియా మనకు కనిపించదు.. వాసనతో కూడా గుర్తించలేము. కానీ ఇది శరీరంలో ప్రవేశించడంలో విపరీతమైన ప్రమాదం కలిగించవచ్చు. ఫ్రిజ్ నుండి మాంసాన్ని బయటకు తీసుకున్నప్పుడు ఈ సూక్ష్మజీవులు మన చేతులకు అంటుకునే అవకాశం ఉంటుంది. తరువాత అవి నోరు, ముక్కు లేదా కంటి ద్వారా మన శరీరంలోకి చేరే అవకాశం ఉంది. ఈ బ్యాక్టీరియా శరీరంలో ప్రవేశించిన వెంటనే జీర్ణవ్యవస్థలో ఇబ్బందులు మొదలవుతాయి. వాంతులు, బలహీనత, తల తిరగడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అలాగే అధిక వేడి, పొట్ట నొప్పి వంటి సమస్యలు కూడా తలెత్తవచ్చు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఈ సూక్ష్మజీవుల ప్రభావానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంటుంది. మహిళలు ముఖ్యంగా ఈ బ్యాక్టీరియాతో అధికంగా ప్రభావితమవుతారు. ఈ బ్యాక్టీరియా యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్‌ను కలిగించే అవకాశం ఉంది. తరచుగా ఫ్రిజ్‌లో నిల్వ చేసిన మాంసాన్ని వాడే మహిళల్లో మూత్ర సంబంధ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను పట్టించుకోకపోతే.. అది కిడ్నీకి కూడా హాని చేస్తుంది. ఈ మాంసాన్ని సరైన రీతిలో ఉడకబెట్టకపోతే ఫ్రిజ్‌లో ఉన్న బ్యాక్టీరియా నాశనం కాకుండా మిగిలిపోతుంది. అలా తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు ఏర్పడవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ వల్ల తీవ్రమైన అలర్జీ, విరేచనాలు, చర్మంపై ఎరుపు గాట్లు, దురద వంటి సమస్యలు రావచ్చు. ఈ పరిస్థితిలో శరీరంలో వైకల్యాలు కూడా రావచ్చు. మాంసాన్ని కరెక్ట్ గా నిల్వ చేయాలంటే సరైన విధానాలు పాటించడం చాలా ముఖ్యం. మాంసం పోషక విలువలు కాపాడాలంటే దాన్ని శుభ్రంగా కడగటం మొదటిది. తర్వాత గాలి చొరబడకుండా ఉండే కంటైనర్‌లో పెట్టాలి లేదా సురక్షితమైన ప్లాస్టిక్ కవర్లో వేసి మూసివేయాలి. ఇందులోని వాసన కూడా బయటకు రాకుండా చూసుకోవాలి. ఫ్రిజ్‌లో ఉంచే ముందు మాంసాన్ని పూర్తిగా మూసివేసిన బ్యాగ్‌లో పెట్టడం మంచిది. అలాగే ఫ్రిజ్‌లో ఎక్కువ రోజులపాటు నిల్వ చేయకూడదు. గడువు తీరే లోపే వాడటం ఉత్తమం. వండకుండా ఎక్కువసేపు ఉంచితే బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది. మాంసాన్ని శుభ్రంగా నిల్వ చేస్తేనే అది ఆరోగ్యానికి హానికరం కాకుండా ఉంటుంది. ఇలా తగిన జాగ్రత్తలు తీసుకుంటే మాంసం పోషక విలువలను నిలుపుకుంటూ సురక్షితంగా ఉపయోగించుకోవచ్చు. ఫ్రిజ్‌లో నిల్వ చేసిన మాంసాన్ని ఉపయోగించే ముందు.. అది పూర్తిగా ఉడికినట్లు నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం. వండిన తర్వాత కూడా కొంత సమయం పాటు వేడిగా ఉంచడం లేదా మరోసారి బాగా వేడి చేయడం అవసరం. ఇలా చేయడం వల్ల మాంసంలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా పూర్తిగా నశిస్తుంది. అంతేకాకుండా మాంసాన్ని ఫ్రిజ్‌లో ఎక్కువ కాలం నిల్వ చేయకుండా.. వీలైనంత త్వరగా వినియోగించడం ఆరోగ్యానికి మంచిది. మాంసాన్ని ఫ్రిజ్‌లో నిల్వ చేయడం వల్ల ఆరోగ్య ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉన్నప్పటికీ.. సరైన జాగ్రత్తలు తీసుకుంటే వాటిని నివారించవచ్చు. శుభ్రంగా కడగడం, సరైన కంటైనర్లలో నిల్వ చేయడం, పరిమితి గడువు లోపలే వాడటం, పూర్తిగా ఉడికించడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యపరమైన సమస్యలను అధిగమించవచ్చు.

# ఏలినాటి శని దోషంతో ఇబ్బందిపడుతున్నారా..




జ్యోతిష్య శాస్త్రంలో నవ గ్రహాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నవ గ్రహాల్లో శనీశ్వరుడుకి ప్రత్యేక స్థానం ఉంది. ఎవరి జాతకంలోనైనా మందగమనుడు బలహీనంగా ఉంటే వారి జీవితంలో అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. ముఖ్యంగా ఏలి నాటి శని, శని దోషంతో ఎవరైనా ఇబ్బంది పడుతుంటే శని అనుగ్రహం కోసం కొన్ని ప్రత్యేక నివారణ చర్యలు సహాయపడతాయి. వారి జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. హిందూ మతంలో జీవితంలోని అన్ని సంఘటనలు మన జాతకంలో ఉన్న గ్రహాల స్థానం ఆధారంగా జరుగుతాయి. జాతకంలో గ్రహాల స్థానాలు మారడం వల్ల జీవితంపై సానుకూల, ప్రతికూల ప్రభావాలు రెండూ ఉంటాయి. హిందూ మత గ్రంథాల ప్రకారం శనీశ్వరుడిని న్యాయ దేవుడిగా భావిస్తారు. శనీశ్వరుడు మనుషులకు కర్మలను బట్టి ఫలితాలను ఇస్తాడు. అయితే జన్మ కుండలిలోని శని దోషం ఉంటే ముఖ్యమైన పనిలో అడ్డంకులు సృష్టిస్తుంటే.. చేపట్టిన పనులకు తగిన ఫలితం పొందకపోతే జీవితంలో ఏలి నాటి శని లేదా శని ధైయ్యం తో ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఈ సమయంలో ప్రజలు మంచి పనులు చేయకుండా, సరైన మార్గంలో రాకుండా నిరోధించడానికి శనీశ్వరుడు వారి జీవితాల్లో అనేక అడ్డంకులను సృష్టిస్తాడు. హిందూ మత విశ్వాసాల ప్రకారం శనీశ్వరుడిని పూజించడం వల్ల మీ జీవితంలోని అన్ని సమస్యలు తొలగిపోతాయి. దీనితో పాటు జీవితంలో సానుకూల శక్తిని సృష్టిస్తుంది. పనిలో పురోగతి సాధించడానికి సహాయపడుతుంది. ఎవరి జాతకంలో శనీశ్వరుడిని ఏలి నాటి దశ జరుగుతున్నా.. శని స్థానం కారణంగా బాధపడుతున్నా.. ఖచ్చితంగా కొన్ని ప్రత్యేక నివారణలను ప్రయత్నించండి. ఈ చర్యలన్నీ తీసుకోవడం వల్ల మీ జీవితంలోని అన్ని సమస్యలను అధిగమించడానికి, మీ జీవితంలో పురోగతి సాధించడానికి కూడా మీకు సహాయపడుతుంది. ఆ ఆలయంపై పాక్ సైన్యం బాంబుల వర్షం.. అయినా పేలని బాంబులు ఎక్కడంటే శనివారం రోజు రాత్రి చంద్రుని ముందు ఆవాల నూనె దీపం వెలిగించి.. అందులో నల్ల నువ్వులు, నల్ల మినపప్పు వేయండి."ఓం శం శనిశ్చరాయ నమః" అనే శని మంత్రాన్ని తప్పకుండా జపించండి. ఖచ్చితంగా పేదలకు సేవ చేయండి, నల్ల బూట్లు, చెప్పులు, దుప్పట్లు దానం చేయండి. శనివారం నాడు నల్ల నువ్వులు, ఇనుము, మినపప్పు, నూనె దానం చేయండి. ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించండిపురాణ మత గ్రంథాల ప్రకారం శనివారం శనీశ్వరుడిని పూజించడం ద్వారా జీవితంలో మంచి జరగడం ప్రారంభమవుతుంది. కొన్ని ప్రత్యేక నివారణలు ప్రభావవంతంగా పని చేస్తాయి. జీవితంలోని అన్ని సమస్యలను తగ్గడం మొదలవుతాయి. జీవితాంతం మంచి పనులు చేసే వారి పట్ల, ఎటువంటి తప్పులు చేయని వారి పట్ల శనీశ్వరుడు ఎల్లప్పుడూ అనుగ్రహంతో ఉంటాడు. శని అనుగ్రహం కోసం జీవితంలో చెడు సహవాసానికి దూరంగా ఉండాలని.. జీవితాంతం దేవుడిని ఆరాధించడం, దానధర్మాలు చేయడం కొనసాగించాలని పురాణ మత గ్రంథాలలో చెప్పబడింది. గ్రంథాల ప్రకారం, శనీశ్వరుడి ప్రతి రూపంగా భావిస్తారు. అందుకే శనిదేవుడితో పాటు మహాదేవుడిని పూజిస్తాడు. శివుడిని నిర్మలమైన హృదయంతో పూజించడం ద్వారా జీవితంలోని అన్ని సమస్యలు తొలగిపోతాయి.

# బిజినెస్

## సీసం నుంచి గోల్డ్ ఉత్పత్తి

### బంగారాన్ని బఠానీల్లా కొనేయొచ్చా?



బంగారం ధరలు రోజురోజుకి భారీగా పెరిగిపోతున్నాయి. చాలామందికి గోల్డ్ కొనుగోలు చేయడం, ఇకపై సాధ్యమేనా అనే అనుమానులు కూడా పుడుతున్నాయి. ఇలాంటి సమయంలో.. యూరోపియన్ ఆర్గనైజేషన్ ఫర్ న్యూక్లియర్ రీసెర్చ్(సీఈఆర్ఎన్)లోని భౌతిక శాస్త్రవేత్తలు సీసాన్ని బంగారంగా మార్చడంలో సక్సెస్ సాధించారు. విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం.. సీస కేంద్రకాల అధిక శక్తి.. ఘర్షణల సమయంలో బంగారు కేంద్రకాలుగా మారడాన్ని పరిశోధకులు గమనించారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవా సమీపంలోని సీఈఆర్ఎన్ ప్రయోగశాలలో సీసాన్ని బంగారంగా మార్చారు. మూలకాల మధ్య ప్రోటాన్ సంఖ్యలో తేడాల (సీసానికి 82, బంగారానికి 79) వద్ద బంగారంగా రూపొందించడం కొంత కష్టమే అయినప్పటికీ.. కాంతి వేగంతో ప్రయాణించే సీసపు కిరణాలలోని అయాన్లు అప్పుడప్పుడు ఒకదానికొకటి ఎదురుగా ఢీకొనకుండా ప్రయాణిస్తాయి. ఇలా జరిగినప్పుడు ఒక అయాన్ చుట్టూ ఉన్న తీవ్రమైన విద్యుదయస్కాంత క్షేత్రం.. శక్తి పల్స్‌ను సృష్టిస్తుంది. ఆ సమయంలో సీసపు కేంద్రకం నుంచి మూడు ప్రోటాన్‌లను బయటకు పంపడానికి ప్రేరేపిస్తుంది. ఇలా జరిగినప్పుడు సీసం బంగారంగా మారుతుంది. 'సూపర్ ప్రోటాన్ సింక్రోట్రాన్' అని పిలువబడే మరొక సీఈఆర్ఎన్ యాక్సిలరేటర్.. 2002 నుంచి 2004 వరకు సీసం బంగారంగా మారడాన్ని గమనించిందని న్యూయార్క్‌లోని స్టోనీ బ్రూక్ యూనివర్సిటీ భౌతిక శాస్త్రవేత్త 'జియాంగ్‌యాంగ్ జియా' చెప్పారు. కానీ ఇప్పుడు తాజాగా జరిగిన ప్రయోగాలు అధిక శక్తితో ఉన్నాయి. ఈ విధానంలో బంగారాన్ని మరింత ఎక్కువ సృష్టించవచ్చని ఆయన అన్నారు. ఈ పద్దతిలోనే మరింత గోల్డ్ ఉత్పత్తి చేస్తే.. బంగారం సప్లై పెరుగుతుంది. సప్లై పెరిగితే.. డిమాండ్ తగ్గుతుంది. ఇదే జరిగితే బంగారం ధరలు భారీగా తగ్గిపోతాయి. అతి తక్కువ ధరలకే అందుబాటులోకి వచ్చేస్తుంది.

## ట్రిప్ కోసం బెస్ట్ గ్యాడ్జెట్స్ ఇవే..



ప్రపంచాన్ని చుట్టేయడం ఒక అందమైన అనుభవం. అందుకే, చాలామంది కాస్త తీరిక దొరికితే చాలు, బ్యాగ్‌లో బట్టలు సర్దేసుకుని, ప్రయాణాలకు సిద్ధపడుతుంటారు. ఇప్పుడు మీ ప్రయాణాన్ని మరింత సులభంగా, సౌకర్యవంతంగా మార్చేయడానికి అవసరమయ్యే ఎనర్జీ గేర్స్.. ఈ గ్యాడ్జెట్స్..

**చేతిలోనే వాటర్ ఫిల్టర్**

ప్రయాణించేటప్పుడు ప్రతిచోటా శుభ్రమైన నీరు దొరకడం చాలా కష్టం. అలాగని, అపరిశుభ్రమైన నీటిని తాగితే, రోగాల బారిన పడతాం. ఇందుకోసమే మార్కెట్‌లోకి వివిధ వాటర్ ప్యూరిఫైయింగ్ వాటర్ బాటిల్స్ అందుబాటులోకి వచ్చేశాయి. ఇవి ఫిల్టర్, యూవీ– సీ లైట్ పద్ధతులతో నీటిలోని బ్యాక్టీరియా, వైరస్, ఇతర సూక్ష్మజీవులను, మలినాలను తొలగించి శుభ్రమైన తాగునీటిని అందిస్తాయి. ఇవి క్యాంపింగ్, ట్రెక్కింగ్, ట్రావెలింగ్ చేసే వారికి బాగా ఉపయోగపడతాయి. బ్యాటరీలతో పనిచేసే వీటిని చార్జ్ చేసుకొని వాడుకోవచ్చు. ధర వివిధ కంపెనీలను బట్టి రూ. పది నుంచి ఇరవై వేల వరకు ఉంటాయి.

## సబ్సిడీలు ఎగవేస్తున్న కాంగ్రెస్ సర్కార్..

# ఆఫీసుల చుట్టూ చక్కర్లు కొడుతున్న బాధితులు



**హైదరాబాద్ :** సబ్సిడీలకు రాష్ట్ర ప్రభుత్వం మంగళం పాడబోతున్నదా..ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. కొంత సొంత పెట్టుబడి, మరికొంత బ్యాంకు వద్ద రుణం తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలతో కొత్తగా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని చూస్తున్న వారికి రాష్ట్ర సర్కార్ గట్టి షాకిచ్చింది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు లేకుండా పరిశ్రమ పెట్టేవారు చాలా అరుదు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. భారీ పెట్టుబడులు వస్తున్నాయని, అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాయని గొప్పలు చెబుతున్న రేవంత్ సర్కార్ ఇక్కడ పరిస్థితి పూర్తిగా భిన్నంగా తయారైంది. ప్రోత్సాహకాలు అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. చిన్న స్థాయి సంస్థల నుంచి మధ్య స్థాయి కంపెనీల వరకు సబ్సిడీల రూపంలో చెల్లించాల్సిన రూ.3,500 కోట్లు పెండింగ్‌లో ఉండటం చూస్తుంటే వీరికి మొండిచెయ్యి చూపించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గడిచిన ఏడాదిగా వీరికి సబ్సిడీలు అప్పుడు..ఇప్పుడు అంటు కాలం వెళ్లదీస్తున్నాయి తప్పా ముందుకు సాగడం లేదు.

**ప్రకటనలు ఘనం.. చేతలు శూన్యం!**

ప్రభుత్వ ప్రకటనలు, లక్ష్యాలు చూస్తుంటే ఉట్టికి ఎదరలేనమ్మ ఆకాశానికి ఎగిరినట్టుంది అనే సామెత గుర్తుకురాక మానదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025–26) ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్యశాఖకు రూ. 3,898 కోట్లు కేటాయించింది. ఇందులో భారీ పరిశ్రమల ప్రోత్సాహకాలకు రూ.1,730 కోట్లు, గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలకు రూ.1,049 కోట్లు, క్యాపిటల్ వర్క్సుకు రూ.371 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.137 కోట్లు ఖర్చుచేయనున్నట్లు ప్రకటించింది. అంతేకాదు, వచ్చే ఐదేళ్లలో రూ. 4 వేల కోట్లతో 25వేలకు పైచిలుకు కొత్త ఎంఎస్ఎంఈ పరిశ్రమలను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇవికాకుండా రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా క్లస్టర్ల ఏర్పాటు చేసి అక్కడ యాంటీ బయోటిక్స్, సింథటిక్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, న్యూట్రా స్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, కాస్మోటిక్స్ తదితర వాటికి ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పారిశ్రామిక వికేంద్రీకరణే లక్ష్యంగా మెగా మాస్టర్‌ప్లాన్–2050ని రూపొందించి.. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతా ల్లో ఐటీ, ఫార్మా, హెల్త్‌కేర్, ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, గార్మెంట్స్, చేనేత, ఆభరణాలు తదితర క్లస్టర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే, హైదరాబాద్–వరంగల్ పారిశ్రామిక కారిడార్ ఎన్‌హెచ్–163కి ఇరువైపులా పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయాలని కూడా లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రణాళికలు బాగానే ఉన్నప్పటికీ ముందు చిన్నచిన్న యూనిట్లు పెట్టుకున్నవారికి ఇవ్వాల్సిన సబ్సిలు విడుదలచేస్తే బావుంటుందని పరిశ్రమవర్గాలు కోరుతున్నాయి.

**యువతకు చేదువార్త**

రాష్ట్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్‌లో నూతన ఎంఎస్ఎంఈ పాలసీని ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఏడు నెలలు దాటినా ఇంతవరకు దీనికి సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేయలేదు. ఈ నేపథ్యంలో చిన్న చితక యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొచ్చిన యువతకు సబ్సిడీలు రావడంలేదనే చేదువార్త తెలుసుకొని వారు వెనక్కి తగ్గుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు దొరక్క ఏదో ఒక పరిశ్రమ ఏర్పాటు చేసుకొని సొంతకాళ్లపై నిలబడాలనుకునేవారు ప్రభుత్వ వైఖరితో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. దాదాపు 20 వేలకిపైగా ఎంఎస్ఎంఈల వ్యవస్థాపకులకు రూ. 3,500 కోట్లవరకూ సబ్సిడీలు రావాల్సివుంది. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి సుమారు రూ.1,650 కోట్లు కాగా, జనరల్ కేటగిరీలోనివారికి దాదాపు రూ.1,850 కోట్ల వరకు సబ్సిడీలు పెండింగులో ఉన్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. భారీగా పెట్టుబడులు రాబడుతున్నట్లు సర్కారు గొప్పలు చెబుతున్నప్పటికీ ఏ ఒక్కటీ క్షేత్రస్థాయిలో కానరావడంలేదు. దీనికితోడు చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేవారికి కూడా ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడంతో రాష్ట్రంలో పారిశ్రామికరంగం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మరోవైపు, సబ్సిడీల కోసం ఎంపికైన వారితో పరిశ్రమల శాఖ కార్యాలయం నిత్యం కిటకిటలాడుతున్నది. ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేయబట్టే తాము బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని పరిశ్రమ ఏర్పాటు చేసుకున్నట్లు, ఇప్పుడు సబ్సిడీలు రాక, బ్యాంకులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు వాపోతున్నారు. కాగా, అధికారులు మాత్రం తాము ఏమీ చేయలేమని చేతులెత్తేస్తున్నారు. ఏదైనా ఉంటే ప్రభుత్వంతోనే మాట్లాడుకోవాలని, ఆఫీసులో తమ పనులకు అంతరాయం కలిగించవద్దని వారు చిరాకుపడుతున్నారు.

# ఫార్మాపై 'ట్రంప్' పన్నులు తప్పవా?



**హైదరాబాద్:** దాదాపు 60కి పైగా దేశాల నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై ఎడాపెడా సుంకాలు విధించి... ఫార్మా రంగాన్ని మినహాయించిన ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ ఈ రంగాన్ని అనిశ్చితిలోకి నెడుతున్నారు. 'ఔషధాలపై పన్నులు వేస్తారా?' అని అడిగితే 'అవును, వేయబోతున్నాం' అని ఆయన ఇటీవల స్పష్టం చేసిన విషయం విదితమే. యూఎస్– భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యంలో మన దేశానికి మిగులు, అమెరికాకు లోటు ఉంది. ఇందులో సింహభాగం వాటా ఫార్మా రంగానిదే. ఇక్కడి నుంచి ఏటా దాదాపు 9 బిలియన్ డాలర్ల విలువైన మందులను అమెరికా దిగుమతి చేసుకుంటోంది. ఇంకా వజ్రాభరణాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులను అమెరికాకు మనం ఎగుమతి చేస్తున్నాం. ద్వైపాక్షిక వాణిజ్యంలో లోటు తగ్గించుకోవాలంటే అమెరికా మనదేశంలోని ఫార్మా రంగంపై దృష్టి సారించాలి. ట్రంప్ ఇప్పుడు చేస్తోంది అదేనని స్థానిక నిపుణులు పేర్కొంటున్నారు. కాబట్టి మందుల దిగుమతులపై అమెరికా ప్రభుత్వం పన్నుల వేయడం ఖాయమేనని, దీన్ని ఎలా ఎదుర్కొనాలనే విషయాన్ని ఫార్మా కంపెనీలు ఆలోచించుకోవాలని ఆ వర్గాలు వివరిస్తున్నాయి.

**చైనాకు నష్టం.. మనకు అవకాశమేనా?**

మందుల ఉత్పత్తిలో భారత్, చైనా దేశాలు అగ్రగామిగా ఉన్నాయి. తుది ఔషధాల్లో (ట్యాబ్లెట్లు, క్యాప్సూల్స్) మనదేశానిది పైచేయి కాగా, ఏపీఐ ఔషధాలు, బయోలాజిక్స్‌లో చైనా ముందుంటుంది. అమెరికాకు ఈ రెండు దేశాలు పెద్దఎత్తున మందులు ఎగుమతి చేస్తున్నాయి. చైనా మీద భారీగా పన్నులు విధించడమే కాకుండా, భారత్ సహా మిగతా దేశాలకు 90 రోజుల పాటు ట్రంప్ మినహాయింపు ఇచ్చారు. అందువల్ల అమెరికా పన్నుల వ్యవహారాన్ని మనదేశం ఒక గొప్ప అవకాశంగా మార్చుకోవచ్చని అభిప్రాయపడే విదేశీ వర్తక నిపుణులు ఉన్నారు. చైనా దేశానికి కలిగే నష్టం, మనదేశానికి లాభంగా మారుతుందని స్థానిక ఔషధ పరిశ్రమ ప్రతినిధి ఒకరు విశ్లేషించారు.

## స్మృతి మందాన సెంచరీ..

# ముక్కోణపు సిరీస్ ఫైనల్‌లో భారత్ భారీ స్కోర్



కొలంబోలో శ్రీలంకతో జరుగుతున్న మహిళల ముక్కోణపు సిరీస్ ఫైనల్ మ్యాచ్‌లో భారత మహిళా క్రికెట్ జట్టు భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ స్మృతి మందాన సెంచరీ చేయడంతో నిర్ణీత 50 ఓవర్లలో భారత్ ఏడు వికెట్ల నష్టానికి 342 పరుగులు రాబట్టింది. శ్రీలంక ముందు 343 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. ముందుగా టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్‌లు స్మృతి మందాన, ప్రతికా రావల్ జట్టుకు మంచి శుభారంభాన్ని ఇచ్చారు. ఇద్దరూ 70 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన తర్వాత ప్రతికా రావల్ (49 బంతుల్లో 30 పరుగులు) ఔట్ అయ్యింది. భారత్ 14.5 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 70 పరుగులు చేసింది. ఆ తర్వాత మందానకు వన్ డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ జతచేరింది. తర్వాత మందాన ధాటిగా ఆడింది. కేవలం 92 బంతుల్లో 12 ఫోర్లు, రెండు సిక్సర్‌ల సాయంతో సెంచరీ చేసింది. హర్లీన్‌తో కలిసి 95 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. చివరికి 33వ ఓవర్లలో 116 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔట్ అయ్యింది. 101 బంతుల్లో రెండు సిక్సులు, 15 ఫోర్లతో 116 పరుగులు చేసింది. మందాన ఔటయ్యేటప్పటికి భారత్ 32.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 190 పరుగులతో ఉంది. హర్లీన్ డియోల్ 56 బంతుల్లో నాలుగు బౌండరీలతో 47 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరింది. ఆఖరులో సుగంధిక కుమారి 30 బంతుల్లో 41 పరుగులు రాబట్టింది. ఆఖరికి నిర్ణీత 50 ఓవర్లలో 342 పరుగులు చేసి శ్రీలంక ముందు 343 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

# రోహిత్ శర్మ స్థానంలో యువ సంచలనం.. ఇక భారత్‌కు తిరుగులేదు?



ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు భారత క్రికెట్ జట్టు ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇప్పటికే రోహిత్ శర్మ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరికి షాకివ్వగా.. హిట్‌మ్యాన్ బాటలోనే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి నడుస్తున్నట్లు తెలుస్తోంది. టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాలని కోహ్లి నిర్ణయించుకున్నట్లు సమాచారం. విరాట్ తన నిర్ణయాన్ని ఇప్పటికే బీసీసీఐకి తెలియజేసినట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. అయితే ఇంగ్లండ్ సిరీస్ వరకు అయినా కొనసాగాలని కోహ్లిని ఒప్పించేందుకు బీసీసీఐ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నట్లు వినికిడి. కోహ్లి టెస్టుల్లో కొనసాగుతాడా లేదా రోహిత్ బాటలోనే నడుస్తాడా? అన్నది మే 23న తేలిపోనుంది. ఆ రోజున ఇంగ్లండ్ టూర్‌కు భారత జట్టుతో పాటు కొత్త కెప్టెన్‌ను కూడా బీసీసీఐ ప్రకటించనుంది. కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్ ఎంపిక దాదాపు ఖాయం కాగా.. ప్లేయర్‌గా రోహిత్ శర్మ స్థానాన్నిమాత్రం తమిళనాడు యువ సంచలనం సాయిసుదర్శన్‌తో భర్తీ చేయాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం. సాయిసుదర్శన్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఫార్మాట్‌తో సంబంధం లేకుండా దుమ్ములేపుతున్నాడు. ఐపీఎల్–2025లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న సుదర్శన్ పరుగులు వరద పారిస్తున్నాడు. ఇప్పటివరకు 11 మ్యాచ్‌ల్లో 5 హాఫ్ సెంచరీలతో 509 పరుగులు చేశాడు. అతడి ఆటను చూసి మాజీలు ఫిదా అయిపోయారు. రవిశాస్త్రి వంటి దిగ్గజ క్రికెటర్లు సుదర్శన్‌ను ఇంగ్లండ్ టూర్‌కు ఎంపిక చేయాలని సెలక్టర్లను సూచించారు. దీంతో భారత తరపున వన్డే, టీ20ల్లో అరంగేట్రం చేసిన సుదర్శన్.. ఇప్పుడు టెస్టుల్లో ఆడేందుకు సిద్ధమయ్యాడు. సుదర్శన్‌కు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మంచి రికార్డు ఉంది. రంజీ ట్రోఫీ సీజన్లలో తమిళనాడు తరపున ఎన్నో మ్యాచ్ విన్నింగ్ నాక్స్ ఆడాడు. 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 7 సెంచరీలతో 1957 పరుగులు చేశాడు. సుదర్శన్ అత్యధిక వ్యక్తిగత స్కోర్ 213గా ఉంది. భారత్ తరుపున ఆడిన 3 వన్డేలలో 2 అర్ధ సెంచరీలతో 127 పరుగులు చేశాడు. అదేవిధంగా ఇంగ్లండ్ కౌంటీల్లో ఆడిన అనుభవం కూడా అతడికి ఉంది.

# స్పోర్ట్స్

## ఆర్సీబీ కెప్టెన్‌గా జితేష్ శర్మ?



భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తల కారణంగా ఐపీఎల్–2025ను బీసీసీఐ వారం రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అయితే పరిస్థితులు కాస్త చల్లారడంతో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌ను తిరిగి ప్రారంభించాలని బీసీసీఐ భావిస్తోంది. మే 15 నుంచి ఐపీఎల్ రీ స్టార్ట్ కానున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. మంగళవారం (మే 13) నాటికి ఆటగాళ్లందరినీ జట్టుతో చేరేలా చూసుకోవాలని ఫ్రాంఛైజీలకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. డబుల్ హెడర్ (ఒకే రోజు రెండు) మ్యాచ్‌లు నిర్వహించి, ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే మే 25న ఈ ఏడాది సీజన్‌కు ముగింపు పలకాలని బీసీసీఐ యోచిస్తోంది.

**ఆర్సీబీ కెప్టెన్‌గా జితేష్ శర్మ..**

ఇక ఇది ఇలా ఉండగా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటిదార్ గాయం కారణంగా కనీసం ఒక మ్యాచ్‌కైనా దూరమయ్యే అవకాశముంది. మే 3న చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు పాటిదార్ చేతి వేలికి గాయమైంది. దీంతో అతడికి రెండు వారాల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో అతడు కనీసం రెండు మ్యాచ్‌లకైనా దూరమవుతాడని అంతా భావించారు. కానీ ఐపీఎల్–2025లో మధ్యలోనే ఆగిపోవడంతో ఆర్సీబీకి కలిసొచ్చింది. అతడు చేతి వేలి గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఒకవేళ ఐపీఎల్–2025 మే 15 నుంచి తిరిగి ప్రారంభమైతే.. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌కు పాటిదార్ కానున్నాడు. పాటిదార్ గైర్హాజరీలో వికెట్ కీపర్ బ్యాటర్ జితేష్ శర్మ ఆర్సీబీ జట్టును నడిపించనున్నాడు. ఇప్పటికే ఈ విషయాన్ని జితేష్ శర్మ ధ్రువీకరించాడు. "లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌కు పాటిదార్ దూరమయ్యాడు. అతడి స్థానంలో కెప్టెన్‌గా నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలపాలనుకుంటున్నాను. ఇది నాకు, నా కుటుంబానికి చాలా గొప్ప విషయం. దేవదత్ పడిక్కల్, రజిత్ పాటిదార్ ఇద్దరూ అందుబాటులో లేనందున, వారిస్థానాలను ఎవరితో భర్తీ చేయాలని నేను ఆలోచిస్తున్నాను. నాకు నిజంగా ఇది చాలా పెద్ద బాధ్యత" అని ఐపీఎల్ సస్పెన్షన్‌కు ముందు జితేష్ శర్మ ఆర్సీబీ బోల్డ్ డైరీస్‌లో పేర్కొన్నాడు. ఒకవేళ మే 15న ఐపీఎల్ తిరిగి ప్రారంభం కాకపోతే కెప్టెన్సీ అవకాశాన్ని జితేష్ కోల్పోయే ఛాన్స్ ఉంది.



# ఇది సూపర్‘హిట్’ బొమ్మ..
# ఒకేచోట కలిసిన టాలీవుడ్ దర్శకులు

నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వం వహించిన చిత్రం ‘హిట్: ది థర్డ్ కేస్’ మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో శైలేశ్ తాజాగా తోటి దర్శకులతో మీట్ అయ్యారు. దీనికి సంబంధించిన ఫొటోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. “కష్ట సమయాల్లో నాకు తోడుగా నిలిచిన వ్యక్తులతో నా విజయాన్ని పంచుకోవడం కంటే మంచి మార్గం ఏముంటుంది. టాలీవుడ్‌లోని మేమంతా (ఫొటోలోని దర్శకులను ఉద్దేశించి) ఎప్పుడూ టచ్‌లోనే ఉంటాం. యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూనే ఉంటాం. సినిమాలను కలిసి సెలబ్రేట్ చేసుకుంటాం. ఇదే కుటుంబం అంటే” అని శైలేశ్ కొలను రాసుకొచ్చారు. ఈ ఫొటోలో సాయి రాజేశ్, బుచ్చిబాబు, శివ నిర్వాణ, అనుదీప్, మున్నా, పవన్ సాధినేని, రాహుల్ సాంకృత్యాయన్, భరత్ కమ్మ, చందూ మొండేటి, ప్రశాంత్ వర్మ, శ్రీరామ్ ఆదిత్య, సందీప్ రాజ్, వెంకీ కుడుముల, వశిష్ఠ, హసిత్, వివేక్ ఆత్రేయ, సాగర్ కె.చంద్ర వంటి దర్శకులను చూడొచ్చు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.



## ‘మహావతార్: నరసింహ’ గ్లింప్స్ విడుదల

హొంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తున్న భారీ యానిమేటెడ్ చిత్రం ‘మహావతార్: నరసింహ’.. తాజాగా ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. ఆపై సినిమా రిలీజ్ తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. కేజీఎఫ్,సలార్,కాంతార వంటి భారీ ప్రాజెక్ట్‌లను నిర్మించిన ఆ సంస్థ దర్శకుడు అశ్విన్ కుమార్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ప్రీమియర్‌ను గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్(ఇఫ్ఫీ)లో ప్రదర్శించారు. పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో జులై 25న ఈ చిత్రం విడుదల కానుందని అధికారికంగా ప్రకటించారు. సామ్ సీఎస్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండగా.. శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్‌లు నిర్మిస్తున్నారు. మహావతార్ సిరీస్‌లో భాగంగా వస్తున్న తొలి సినిమా ఇదే కావడం విశేషం. అయితే, ఈ కథకు సీక్వెల్‌గా ఇతర అవతారాలతో పలు సినిమాలు రానున్నాయన మేకర్స్ హిట్ ఇచ్చారు. యానిమేషన్‌లో ఈ చిత్రం ఒక బెంచ్ మార్క్‌ను సెట్ చేస్తుందని దర్శకుడు తెలిపారు. ప్రహ్లాదుడి చరిత్ర, విష్ణువుకు, హిరణ్యకశిపునికి మధ్య జరిగిన యుద్ధాన్ని ఇందులో చూపిస్తున్నట్లు అశ్విన్ చెప్పారు. దీన్ని రూపొందించడానికి సుమారు నాలుగు సంవత్సరాలు పట్టింది ఆయన చెప్పారు. మహావతార్ సిరీస్‌లో రానున్న తొలి సినిమాగా ‘మహావతార్: నరసింహ’ తెరకెక్కింది. దీనికి కొనసాగింపుగా ఇతర అవతారాలతో మరో రెండు సినిమాలు రాబోతున్నట్లు తెలుస్తోంది.



# డబ్బింగ్ షురూ..
# ప్రభాస్ ‘ది రాజా సాబ్’ నుంచి లేటెస్ట్ అప్‌డేట్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ నుంచి తాజాగా ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం, ప్రభాస్ వచ్చే వారం నుంచి తన పాత్రకు డబ్బింగ్ చెప్పడం ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్ అందుబాటులో ఉన్నంతసేపు అతడికోసం ప్రత్యేకంగా డబ్బింగ్ సెటప్‌ను కూడా ఏర్పాటు చేశారట. ప్రభాస్ మరికొన్ని రోజులు కేటాయిస్తే సినిమా షూటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తవుతాయని తెలుస్తోంది. అయితే షూటింగ్ ఆలస్యం అవ్వడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ మూవీ విడుదల తేదీ ఎప్పుడు ప్రకటిస్తారా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.

# సంతానం ‘డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవెల్’ ట్రైలర్ విడుదల

తమిళ నటుడు సంతానం నటించిన ‘డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవెల్’ తెలుగు ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా మే 16న విడుదల కాబోతుండగా.. ‘డిల్లుకు దుడ్డు’ సిరీస్‌లో రాబోతున్న నాల్గవ చిత్రం, ఈ సినిమాకు ఎస్.ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తుండగా.. గౌతమ్ వాసుదేవ్ మీనన్, సెల్వరాఘవన్, గీతికా తివారీ, యషికా ఆనంద్, కస్తూరి శంకర్, నిజల్గల్ రవి, మారన్, రాజేంద్రన్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. సినిమాకు రివ్యూలు ఇస్తూ వాటిని ఫ్లాప్ చేస్తుంటాడు సంతానం. అయితే సంతానం రివ్యూ వలన నష్టపోయిన ఒక వ్యక్తి దెయ్యం అయ్యి అతడిపై పగబట్టి.. ఒక లూప్‌లో పడేస్తాడు. అయితే ఆ లూప్‌లో చిక్కుకుపోయిన సంతానం మొట్ట రాజేంద్రన్ బయటకి ఎలా వచ్చారు అనేది ఈ సినిమా కథని తెలుస్తుంది. కామెడీ హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని ఆర్యా ‘ది షో పీపుల్’ మరియు వెంకట్ బోయనపల్లి ‘నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్’ బ్యానర్‌లపై నిర్మించారు.




# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌లో శ్రద్ధా కపూర్!

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. చ%చీ=చీవవశ్రీ% అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుం టున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాను వచ్చే ఏడాది (2026) సమ్మర్ కానుకగా.. జూన్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సెకండ్ ఆఫ్‌లో ఇంపార్టెంట్ రోల్‌లో శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాను ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచేలా రూపొందించాలని పట్టుదలగా ఉన్నారు. అందుకే, స్క్రిప్ట్ విషయంలో ఆయన చాలా సమయం తీసుకున్నారని సమాచారం. ఇప్పటివరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన చిత్రాలన్నింటిలోకి ‘డ్రాగన్’ అత్యుత్తమంగా ఉంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com